విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

RNI : APBIL/2023/86665

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 278 శుక్రవారం 15 నవంబర్ 2024 చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 278 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 15 FRIDAY NOVEMBER 2024 PAGES : 8 Rs :2-00

# గత ఐదేళ్లలో 227 ఎంవోయూలు.. పైసా పెట్టుబడి రాలేదు: సీఎం చంద్రబాబు

అమరావతి: గడచిన ఐదేళ్లలో 227 ఎంవోయూలు జరిగినా రాష్ట్రానికి పైసా పెట్టుబడి రాలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శాసనసభ బడ్జెట్ సమావే శాల సందర్భంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. గత ఐదేళ్లలో పన్ను లు, కరెంటు ఛార్జీలు పెంచటం వల్ల పరిశ్రమలు మనుగడ సాధిం చలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని గుర్తు చేశారు."1995 కంటే ముందు లైసెన్స్ రాజ్ కారణంగా పెట్టుబడులు రాలేదు. ఆ తర్వాత ఆర్థిక సంస్కరణల కారణంగా ఏపీలోనూ ఐటీని ప్రోత్సహిం చగలిగాం. ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు తెలుగువారే ఉన్నారంటే అప్పటి విధానపరమైన నిర్ణయమే కారణం. 2047 నాటికి భారత్ నంబర్ వన్ దేశంగా తయారైతే ఏపీ కూడా దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఉండాలనే ఈ పాలసీలు తీసుకొ చ్చాం. యువతకు 20లక్షల ఉద్యోగా లు కల్పిం చాలన్నదే మా ప్రాధాన్యత. ఈజ్ ఆఫ్ డూయింగ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా విధానం మార్చు కున్నాం. ఉత్పత్తి వ్యయం తగ్గించటం, బ్రాండ్.. ఇలా అన్ని అంశాల్లోనూ దృష్టి పెట్టాం.



**ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామిక వేత్త..**

ప్రతి కుటుంబంలోనూ ఒక పారిశ్రామికవేత్త అనే నినాదాన్ని సాధ్యం చేసి చూపుతాం. పెట్టుబడి ప్రాజెక్టులు అనుకున్న సమయానికే మొదలయ్యేలా ఓ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశాం. రియల్ టైమ్‌లోనే అనుమతుల జారీ, సెల్ఫ్ సర్టిఫికేషన్ అంశాన్ని కూడా తీసు కురావాలని భావిస్తున్నాం. సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలన్నది మా లక్ష్యం. ఉత్పత్తిలో ఏపీని గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చాలన్నది మా విధానం. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీని.. అన్ని రాష్ట్రాల విధానాల్ని అధ్యయనం చేసి రూపొందించాం. ఏ విధానమైనా 2024-29 వరకూ అమల్లో ఉండేలా చర్యలు తీసుకు ంటాం. 175 నియోజకవర్గాల్లో ప్రతీ చోటా పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ప్రణాళిక రూపొం దించాం. పోర్టు ఆధారిత పరి శ్రమలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతాం" అని సీఎం తెలిపారు.

# ఉపాధి కల్పన ఆధారంగా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు: మంత్రి టీజీ భరత్



అమరావతి: 2024-29 మధ్య కాలంలో రూ.5 లక్షల కోట్ల పెట్టుబ డులు లక్ష్యంగా పెట్టుకున్నామని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఏపీ పారిశ్రామి కాభివృద్ధి పాలసీ 4.0ను టీజీ భరత్ శాసనసభలో ప్రవేశపెట్టారు .ఈ సందర్భంగా ఆయన సభలో మాట్లాడారు."జగన్ పాలన కారణ ంగా పారిశ్రామికవేత్తలు ఏపీని ఉత్తర కొరియాతో పోల్చారు. అధికారంలోకి వస్తూనే పీపీఏల ను రద్దు చేయటం వల్ల ఏపీకి వచ్చిన అపప్రద ఇది. ఇటీవల దుబాయ్‌లో జరిగిన పారిశ్రామికవేత్తల సదస్సులో ఏపీ సానుకూలతల గురించి వివరించా. గతంలో హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన చంద్రబాబు మళ్లీ ఏపీలో అధికారంలో ఉన్నారని తెలియజేశా. ప్రత్యేకించి రూ.83వేల కోట్ల విదేశీ పెట్టుబడులు ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 5 లక్షల ఉద్యోగాలతో పాటు, 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయబోతున్నాం. ఏరోస్పేస్, ఈవీలు, బయోటెక్నాలజీ, పునరుద్పాదక విద్యుత్, సెమీకండక్టర్ పరిశ్రమలు ఏపీకి తీసుకొచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నాం. పోర్టులకు దగ్గరగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే రవాణా వ్యయం తగ్గుతుంది. అందుకే అక్కడ ప్రత్యేక కారిడార్‌లు ఏర్పాటు చేస్తున్నాం.ఇప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంగా మార్చుకున్నాం. ఎంఎస్‌ఎంఈలను బలోపేతం చేయడం కూడా ఈ పాలసీ లక్ష్యం. నాలుగు కేటగిరీలుగా పరిశ్రమల్ని వర్గీకరించి ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించాం. ఉపాధి కల్పన ఆధారంగా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యం. కర్బన రహిత పరిశ్రమలకు, తొలుత ఏర్పాటు చేసే 200 పరిశ్రమలకు కూడా ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయి" అని మంత్రి వివరించారు.

# అమెరికాతో సంబంధాలు మరింత మెరుగు.. ఈవీ కంపెనీలకు వెల్‌కమ్: పీయూష్ గోయల్



దిల్లీ: ట్రంప్ హయా ంలో అమెరికాతో భారత్ సంబ ంధాలు మరింత మెరుగు పడను న్నా యని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.ప్రధాని మోదీకి, ట్రంప్ మధ్య ఉన్న సాన్నిహిత్యమే అందుకు కారణమన్నారు. ఈమేరకు సీఎన్‌బీసీ టీవీ-18 నిర్వహించిన గ్లోబల్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. గతంలో ఒబామా, తర్వాత బైడెన్ ప్రభుత్వంతోనూ కలిసి పనిచేశామని, ఇరు దేశాల మధ్య బంధం ఎప్పటికప్పుడు బలోపేతం అవుతూ వస్తోందన్నారు. ట్రంప్ ప్రభుత్వంతో ఈ బంధం మరింత బలోపేతం కానుందని పీయూష్ అన్నారు. ప్రధాని మోదీని 'అద్భుతమైన వ్యక్తి', 'డియర్ ఫ్రెండ్' అని ట్రంప్ సంబోంధించడాన్ని ఈసందర్భంగా ప్రస్తావించారు. ప్రధాని మోదీ దేశీయంగానే కాకుండా.. ప్రపంచ వ్యాప్తంగా నేతలు, వ్యాపారవేత్తల నమ్మకాన్ని చూం గొన్నారని పీయూష్ అన్నారు. ఆయన నిష్పక్షపాతం గా, నిజాయతీగా తన పని తాను చేసుకుంటూ వెళుతున్నానని చెప్పారు. గత పదేళ్లలో దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా పాపులర్ లీడర్‌గా అవత రించారని పేర్కొన్నారు. ట్రంప్ విజయంలో కీలక భూమిక పోషించిన టెస్లా అధినేత ఎలాన్ మస్క్, వివేక్ రామస్వా మికి ట్రంప్ కీలక బాధ్యతలను కట్ట బెట్టడంపై సంతోషం వ్యక్తంచేశా రు. ప్రభుత్వ పాల నా వ్యవహారాల మెరుగుకు వారు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మస్క్‌కు పెద్దపీట వేస్తు న్న నేపథ్యంలో టెస్లా ప్రస్తావన రాగా.. దేశంలో ఎల క్ట్రిక్ వాహనాల తయారీని స్వాగతిస్తున్నామని పీ యూష్‌చెప్పారు.నిర్ణయం మస్క్‌దేనని పేర్కొన్నారు.


**రేట్లు తగ్గించండి:** దేశంలో వినియోగాన్ని పెంచేం దు ఓకు రేట్లు తగ్గించాలని పరిశ్రమ, వ్యాపారవ ర్గాలను పీయూష్ గోయల్ ఈసందర్భంగా కోరా రు. తద్వారా మార్కెట్‌లో డిమాండ్ పెంచ వచ్చని చెప్పారు. ఇటీవల వెలువడిన త్రైమాసిక ఫలితా లను పరిశీలించినప్పుడు ఎఫ్‌ఎంసీజీ ఉత్ప త్తుల విక్రయాలు తగ్గినట్లు వెల్లడైంది. ఈనేప థ్యంలో మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరిం చుకున్నా యి. అలాగే, వృద్ధిని పెంచేందుకు ఆర్‌బీఐ సైతం కీలక రేట్లను తగ్గించాలని కోరగా.. ఇదే సదస్సులో పాల్గొన్న ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వచ్చే నెలలో జరిగే ఎంపీసీ భేటీ వరకు దీనిపై ఏమీ మాట్లాడదలుచుకోలేదంటూనవ్వుతూ సమాధానం ఇచ్చారు.




# విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నిక నోటిఫికేషన్ రద్దు

దిల్లీ: విజయనగరం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు జారీ చేసిన నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం రద్దు చేసింది. ఏపీ హైకోర్టు ఉత్తర్వుల మేరకు నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ ఈ మేరకు ఈసీ ఆదేశాలు జారీ చేసింది.ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుపై మండలి ఛైర్మన్ అనర్హత వేటు వేశారు. మండలి ఛైర్మన్ నిర్ణయాన్ని రఘురాజు హైకోర్టులో సవాల్ చేశారు. మండలి ఛైర్మన్ నిర్ణయాన్ని తప్పుబట్టిన ఉన్నత న్యాయస్థానం.. అనర్హత వేటు చెల్లదని తీర్పు ఇచ్చింది. అతను ఎమ్మెల్సీగా కొనసాగొచ్చని తీర్పు ఇచ్చింది. దీంతో ఉపఎన్నిక నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్టు ఈసీ ప్రకటించింది.

# అసెంబ్లీకి వెళ్లనప్పుడు మీకూ, మాకూ తేడా లేదు: జగన్ వ్యాఖ్యలపై షర్మిల ఫైర్



అమరావతి: వైకాపా అధ్యక్షుడు జగన్‌ను ఉద్దేశించి ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల మరోసారి ఆగ్రహం వ్యక్తంచేశారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్‌పై జగన్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు.ఓట్ షేర్ తక్కువని.. కాంగ్రెస్‌కు అస్థిత్వమే లేదన్నారని.. 38 శాతం ఓట్ షేర్ వచ్చినా వైకాపా సభ్యులు అసెంబ్లీకి ఎందుకు వెళ్లడం లేదని షర్మిల నిలదీశారు ."అసెంబ్లీకి వెళ్లనప్పుడు మీకూ, మాకూ తేడా లేదు. ఇప్పుడు ఎన్నికలకు వెళ్లండి.. ఎవరు ఇన్‌సిగ్నిఫికెంటో తెలుస్తుంది. ప్రజలు మీకు ఓట్లేసింది.. ఇంట్లో కూర్చోవడానికి కాదు. ప్రతిపక్షం కాకపోయినా 11 మంది ప్రజాపక్షం అనిపించుకోండి. ఇప్పటికీ అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకుంటే రాజీనామాలు చేయండి" అని షర్మిల డిమాండ్ చేశారు.బుధవారం జగన్ నిర్వహించిన మీడియా సమావేశంలో అసెంబ్లీకి వెళ్లకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్న షర్మిల డిమాండు విలేకరులు ప్రస్తావించగా.. 'నా సోదరి గురించి ఇక్కడ మాట్లాడొద్దు.. వారికి 1.7% ఓట్ షేర్ మాత్రమే ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అస్థిత్వమే లేదు. వారి గురించి మాట్లాడాల్సిన అవసరం లేదు' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో షర్మిల స్పందించారు.

# వైకాపా నేత గౌతమ్‌రెడ్డిపై రౌడీషీట్ ఎందుకు క్లోజ్ చేశారో తేలుస్తాం: విజయవాడ సీపీ

అమరావతి: బ్లేడ్ బ్యాచ్, గం జాయి బ్యాచ్‌లపై కఠినంగా ముందుకె ళ్తున్నట్లు విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు తెలిపారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.రూ.కోట్ల విలువైన స్థలం కొల్లగొట్టేందుకు వైకాపా నేత, ఫైబర్‌నెట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ గౌతమ్‌రెడ్డి కిరాయి హత్యకు ప్రణాళిక వేసినట్లు విచారణలో తేలిందన్నారు. గౌతమ్‌రెడ్డిపై హత్య సహా 43 కేసులు నమోదైనట్లు తెలిపారు. అతడిపై గతంలో రౌడీషీట్ న మోదైందని.. అయితే, అది ఎందుకు మూసివేశారో పరిశీలిస్తామని చెప్పారు. గౌతమ్‌రెడ్డిపై నమోదైన కేసులన్నింటిపైనా విచారణ చేస్తామన్నారు."స్థలం విషయం లో నకిలీ దస్త్రాలతో గౌతమ్‌రెడ్డి మోసగించినట్లు ఫిర్యాదుల వచ్చాయి. ఉమామహేశ్వరశాస్త్రి ఇచ్చిన ఫిర్యాదుపైనా చర్యలు తీసుకుంటున్నాం. ఈ కేసు సంబంధించి ఐదుగురు పరారీలో ఉన్నా




రు. గాలించేందుకు ప్రత్యేక బృందా లను ఏర్పాటు చేశాం. నలుగురు దొరి కారు.. అనిల్‌ను పట్టుకోవాల్సి ఉంది. అనిల్‌కు కూడా పృథ్వీరాజ్ నుంచి కాల్స్ ఉన్నాయి. సాంకేతిక ఆధారాలన్నీ సేకరిం చి విచారణ చేస్తున్నాం. చట్టవ్య తిరేక కార్య కలాపాలకు పాల్పడితే ఊరుకు నేది లేదు. రౌడీలు ఇష్టారాజ్యంగా చేస్తామంటే వదిలే ప్రసక్తే లేదు" అని సీపీ స్పష్టం చేశారు.

**కేసు నేపథ్యమిదీ..:** పోలీసులు వెల్లడిం చిన వివరాల ప్రకారం.. సత్యనారాయ ణపురం శివాలయం వీధికి చెందిన గండూరి ఉమామహేశ్వరశాస్త్రి తల్లి పేరిట లక్ష్మీనగర్‌లో స్థలం కొని, 2014లో రిజిస్టర్ చేశారు. తమ స్థలాన్ని గౌతమ్‌రెడ్డి ఫోర్జరీ పత్రాలతో కబ్జా చేశారని ఉమా మహేశ్వరశాస్త్రి ఆరోపిస్తున్నారు. ఈ స్థలంపై వీరిద్దరి మధ్య ఏడేళ్లుగా వివాదం నడుస్తోంది. గౌతమ్‌రెడ్డి విజయవాడ కార్పొరేషన్ అనుమతి తెచ్చి ఈ స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్, రెండు అంతస్తులు నిర్మిం చారు. 2017లో శాస్త్రి ఫిర్యాదు మేరకు సత్యనారాయణపురం ఠాణాలో గౌతమ్‌రెడ్డిపై కేసు పెట్టారు. ఆయన హైకోర్టుకెళ్లి స్టే తెచ్చుకున్నారు. కబ్జా, అక్రమ నిర్మాణంపై శాస్త్రి ఎడతెగని న్యాయ పోరాటం చేశారు. చివరకు రెండో అంతస్తు కూల్చేందుకు అధికారులు ఉపక్రమిం చగా.. వైకాపా నేత హైకోర్టుకు వెళ్లి 4 వారాల వరకు యథాతథ స్థితి ఆదేశాలు తెచ్చుకున్నారు. ఈ స్థలం విలువ దాదాపు రూ.10 కోట్లని అంచనా.

# ఆ సోషల్ మీడియా సంస్థను నిషేధించాలని పిల్.. తోసిపుచ్చిన సుప్రీం

దిల్లీ: ప్రముఖ మెసేజి ంగ్ యాప్ వాట్సప్. ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని ఆరోపిస్తూ దానిపై నిషేధం విధిం చేలా కేంద్రానికి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ సుప్రీం కోర్టు లో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖ లైంది. దీనిని పరిశీలించిన సు ప్రీం ధర్మాసనం ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.వాట్సప్‌పై నిషేధం విధించాలని కోరుతూ కేరళకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అక్కడి హైకోర్టును ఆశ్రయిం చాడు. ఐటీ నిబం ధనలు-2021 పాటించడం లేదని ఆరో పిం చాడు. యూజర్ వైపు మార్పులు చేసే ఆస్కారం ఉందని, సందేశం మూలాలు కనుక్కో వడం కూడా సాధ్యంకాదని పేర్కొన్నాడు. వ్యక్తిగత గోప్యతకు సంబంధించి యూరప్‌లో ప్రత్యేక



నిబంధనలు అమలు చేస్తోన్న వాట్సప్, భారత్‌లో మాత్రం ఇక్కడి చట్టాలను పాటించేం దుకు నిరాకరి స్తోందని చెప్పాడు. అయితే, ఇది తొంద రపాటు చర్యగా పేర్కొన్న కేరళ హైకోర్టు.. ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది .ఇదే విష యంపై సుప్రీం కోర్టును ఆశ్రయించిన పిటిషనర్.. పౌరుల ప్రాథ మిక హక్కు లను వాట్సప్ ఉల్లంఘి స్తోందని, జాతీయ ప్రయోజ నాలకు ముప్పుగా మారిం దని ఆరోపిం చాడు. సాంకేతికతను మార్చుకోకు ండా, ప్రభుత్వానికి సహకరి ంచకుంటే దేశంలో దీని కార్యకలా పాలను నిషే ధించాలని సూచించాడు. ఇటువంటి అనేక వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లను కేంద్రం నిషేధించిన విష యాన్ని గుర్తుచేశారు. దీనిని పరిశీలి ంచిన జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ అరవింద్ కుమా ర్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం.. ఆ పిల్‌ను కొట్టివేసింది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## ఓట్ల వేటలో వాగ్దానవర్షం

మహారాష్ట్రలో ఎన్నికల పర్వం ఇప్పుడు కాక పుట్టిస్తోంది. ఈ 20న జరగనున్న ఎన్నికల కోసం ఇటు బీజేపీ సారథ్యంలో అధికార 'మహాయుతి' కూటమి, అటు కాంగ్రెస్ నేతృత్వంలో ప్రతిపక్ష 'మహా వికాస్ ఆఘాడీ' (ఎంవీఏ)...రెండూ సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. ఓటర్లను ఆకర్షించేందుకు వరాల జల్లు కురిపిస్తున్నాయి. దేశంలోని అత్యంత సంపన్న రాష్ట్రంలో ఇప్పుడు ఉచితాల పోరు సాగుతోంది. గృహాలకు 100 యూనిట్ల మేర కరెంట్ ఉచితం, గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఆడపిల్లలకు ఉచిత టీకాకరణ, మహిళా ఉద్యోగులకు ప్రతి నెలా రెండు రోజులు ఋతుక్రమ సెలవుల లాంటి గ్యారెంటీలతో ఎంవీఏ ముందుకొొచ్చింది.ఫలితంగా మహాయుతి సైతం మరింత ఎక్కువ వాగ్దానాలు చేయక తప్పలేదు. దాంతో, ఎన్నికల మేనిఫెస్టోలు కలకలం రేపుతున్నాయి. ఖజానాపై భారం రీత్యా పథకాల సాధ్యాసాధ్యాలపై చర్చ మొదలైంది. దేశాభివృద్ధికి ఉచితాల సంస్కృతి ప్రమాదకరమన్న మోదీ సొంతపార్టీ బీజేపీ సైతం 'మహా'పోరులో ప్రతిపక్షం బాట పట్టక తప్పలేదు. అయితే, వైరిపక్షం వాగ్దానాలు సాధ్యం కావంటూ ప్రతి పార్టీ పక్కవారిపై ఆరోపణలు చేయడమే విడ్డూరం.మహిళలు, రైతులు, విద్యార్థులు - నిరుద్యోగులైన యువతరం, సీనియర్ సిటిజన్లు... ఇలా వివిధ వర్గాలను లక్ష్యంగా చేసుకొని ఇచ్చిన పోటాపోటీ హామీలు అనేకం. సమాజంలోని వెనుక బడిన వర్గాలను పైకి తీసుకురావడానికీ, అవసరంలో ఉన్నవారికి చేయూత అందించడానికీ సంక్షేమ పథకాలను హామీ ఇవ్వడం, వాటిని చిత్తశుద్ధితో అమలు చేయడం తప్పు కాదు, తప్పనిసరి కూడా! అయితే, ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా అమలు చేయడానికి వీలే కాని వాటిని హామీ ఇచ్చినప్పుడే అసలు సమస్య. అధికారంలో ఉండగా అవసరార్థులను పట్టించుకోకుండా, తీరా ఎన్నికల వేళ మేని ఫెస్టోలతో మభ్యపెట్టాలనుకోవడం మరీ దారుణం.ఎన్నికల వాగ్దానపత్రాలపై విమర్శలు వస్తున్నది అందుకే. ఆర్థికభారం సంగతి అటుంచితే, స్త్రీలకు తప్పనిసరి ఋతుక్రమ సెలవు లాంటివి పని ప్రదేశాల్లో వారికే ప్రతికూలంగా మారే ప్రమాదముందని జూలైలో సుప్రీమ్ కోర్ట్ అభిప్రాయపడింది. అయినా, ఆ అంశాన్ని పార్టీలు చేపట్టడం విచిత్రమే. పని గంటల్లో వెసులుబాటు, వర్క్ ఫ్రమ్ హోమ్ తదితర ప్రత్యామ్నాయాలను పట్టించుకోకుండా, జపాన్, స్పెయిన్, ఇండొనేసియా లాంటి చోట్ల ఆదరణకు నోచుకోని పద్ధతిని తెస్తామని హామీ ఇవ్వడం ఒకింత ఆశ్చర్యకరం.ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే బలమైన ఓటరు వర్గంగా మహిళలు మారిన సంగతిని పార్టీలు గుర్తించాయి. స్త్రీలు స్వీయ నిర్ణయంతో ఓట్లేస్తున్న ధోరణి పెరుగుతోందనీ గ్రహించాయి. అందుకే, 4.5 కోట్ల మంది మహిళా ఓటర్లున్న మహారాష్ట్రలో రెండు కూటములూ వారిని లక్ష్యంగా చేసుకున్నాయి. లడకీ బెహెన్ యోజన కింద ఇస్తున్న నెలవారీ భృతిని పెంచుతామనీ, స్వయం సహాయక బృందాల్లోని మహిళా సభ్యులకు 'లఖ్‌పతీ దీదీ' పథకంతో చేయూతనిచ్చి, 2027 కల్లా 50 లక్షల మందిని లక్షాధికారిణుల్ని చేస్తామనీ 'మహాయుతి' మాట.ఎంవీఏ కూటమి ఏమో 'మహా లక్ష్మి పథకం' ద్వారా నెలవారీ ఆర్థికసాయం, ఆడవారికి ఉచిత బస్సు ప్రయాణం వగైరా హామీలి స్తోంది. నిజానికి, పశ్చిమ బెంగాల్‌లో కన్యాశ్రీ, మధ్యప్రదేశ్‌లో లాడ్లీ బెహనా యోజన... ఇలా రక రకాల పేర్లతో మహాలక్ష్మి పథకం లాంటివి ఇప్పటికే కొన్నిచోట్ల ఉన్నాయి. ఈ తీపి మాటల్ని అటుంచితే,, మహారాష్ట్రలోని 288 స్థానాలకు గాను రెండు కూటముల పక్షాన కలసి ఈ ఎన్నికల్లో 56 మంది మహిళలే బరిలో ఉన్నారు. లెక్కలు తీస్తే, మొత్తం అభ్యర్థుల్లో స్త్రీల సంఖ్య 10 శాతమే. వెరసి, ఆడవారికి ఉచితాలిచ్చి ఓటర్లుగా వాడుకోవడమే తప్ప, చట్టసభల్లో సరైన భాగస్వామ్యం కల్పించడంలో పార్టీలకు ఆసక్తి లేదు. మహిళా రిజర్వేషన్లను పైకి ఆమోదించినా, ఆచరణలో ఇదీ దుఃస్థితి.పార్లమెంట్‌కు అతిపెద్ద సంఖ్యలో రాజ్యసభ సభ్యుల్ని పంపే రాష్ట్రాల్లో రెండోది అయినందున మహారాష్ట్ర ఎన్నికలను బీజేపీ కీలకంగా భావిస్తోంది. బలవంతపు మతమార్పిడులకు వ్యతిరేక చట్టం చేస్తామంటూ కాషాయపార్టీ హిందూత్వ కార్డును విసురుతుంటే, ఓబీసీలు గణనీయంగా ఉన్న రాష్ట్రమైనందున కులగణన, ఉద్యోగాల రిజర్వేషన్లలో 50 శాతం పరిమితి ఎత్తివేత లాంటి మాటలతో ఎంవీఏ సామాజిక న్యాయం నినాదాన్ని భుజానికి ఎత్తుకుంది.ఇక, విభజనవాద నినాదాలైన 'బటేంగే తో కటేంగే' (హిందువులు విడిపోతే నష్టపోతాం), 'ఏక్ రహేంగే తో సేఫ్ రహేంగే' (కలసివుంటే భద్రంగా ఉంటాం) మధ్య రైతాంగ సమస్యలు, రైతుల ఆత్మహత్యలు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వగైరా అసలు అంశాలు వెనక్కిపోవడమే విషాదం.స్థూలంగా 6 జోన్లయిన మహారాష్ట్రలో ఆర్థికంగా వెనకబడ్డ విదర్భ, మరాఠ్వాడా, ఉత్తర మహా రాష్ట్ర ప్రాంతానికీ - రెండు, మూడు రెట్లు తలసరి ఆదాయం ఎక్కువుండే ముంబయ్, థానే - కొంకణ్, పశ్చిమ మహారాష్ట్రలకూ మధ్య ఆలోచనలో తేడా ఉంటుంది. మొత్తం స్థానాల్లో నాలుగోవంతు పైగా సీట్లలో ఎప్పుడూ హోరాహోరీ పోరే. అలాగే, మూడోవంతు పైగా స్థానాల్లో విజేత మెజారిటీ కన్నా మూడోస్థానంలో నిలిచిన అభ్యర్థి ఓట్ షేర్ ఎక్కువ. కాబట్టి, ఫలితాల అంచనా అంత సులభం కాదు.రాష్ట్రాన్ని పాలించేది ఎవరన్నది ఒక్కటే కాదు... ఉద్ధవ్ ఠాక్రే, శిందే వర్గాలలో ఎవరిది అసలైన శివసేన అన్నదీ ప్రజలు ఈ ఎన్నికల్లో తీర్పునివ్వనున్నారు. వాగ్దానపర్వంలో ఏ పార్టీని ఎంత నమ్మిందీ చెప్పనున్నారు. తక్షణ ఆర్థిక సహాయం పట్ల గ్రామీణ ఓటర్లు ఆకర్షితులయ్యే అవకాశం కనిపిస్తోంది కానీ, వచ్చే ఏడేళ్లలో రూ. 2.75 లక్షల కోట్ల అప్పు తీర్చాల్సిన రాష్ట్రంలో రేపు ఏ కూటమి అధికారంలోకి వచ్చినా తమ హామీలను అమలు చేయగలుగుతుందా అన్నది ప్రశ్న.

## ప్రతి ఒక్క పిల్లవానికి చదువుకునే హక్కు ఉంది

రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 14: లింగ వివక్షత లేకుండా ప్రతి ఒక్కరూ కూడా చదువుకొని సమాజాభివృద్ధికి తోడ్పడాలని తమకున్న హక్కులను వినియోగించుకోవాలని సరస్వతి బాలికల మెమోరియల్ హై స్కూల్ హెచ్ఎం రమాదేవి అన్నారు. గురువారం స్థానిక సరస్వతి బాలికల మెమోరియల్ హై స్కూల్ డివిఆర్సి సిటీ కోఆర్డినేటర్ శ్రీలత ఆధ్వర్యంలో బాలల వారోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమాదేవి గారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, నెహ్రూ గారి జయంతి రోజున బాలల దినోత్సవం జరుపుకుంటున్నామని, చాచా నెహ్రూకి పిల్లలు అంటే ఎంతో ఇష్టమని కావున ఆయన పుట్టిన రోజు నాడు బాలల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపినారు. కుల వివక్షత మత వివక్షత లేకుండా అందరూ సమానంగా చదువుకొని వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరు తేవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా డి.బి.ఆర్.సి ఆర్ సి సిటీ కోఆర్డినేటర్ శ్రీలత మాట్లాడుతూ గుడ్ టచ్ అలాగే బ్యాడ్ టచ్ గురించి వివరించడం జరిగినది. ప్రతి ఒక్క పిల్లవానికి చదువుకునే హక్కు ఉన్నదని, తల్లిదండ్రులను పెద్దలను గౌరవించాలని, ఇంటి నుంచి బడికి అలాగే బడి నుంచి ఇంటికి వెళ్లే క్రమంలో ఎవరైనా




పిల్లల వద్ద తప్పుగా ప్రవర్తించడం కానీ తప్పుగా మాట్లాడటం కానీ జరిగిన వెంటనే పెద్దవారికి చెప్పాలని ఎటువంటి హాని జరగదని వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో సరస్వతి మెమోరియల్ గర్ల్ హై స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు కు దిక్సూచికలు




రాయల్ జర్నలిజం రాయచోటి నవంబర్ 14,నేటి తరగతి గదులలో రూపుదిద్దుకుంటున్న బాలలే రేపటి దేశ భవిష్యత్తుకు దిక్సూచికలని రాయచోటి ఉప విద్యాశాఖాధికారి శివ ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం సంబేపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలల నేస్తం చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నెహ్రూకు పిల్లలన్నా, గులాబీలన్నా అమితమైన ప్రేమ అని ఆయన ఎక్కడికెళ్లినా పిల్లలను దగ్గరగా తీసుకొని ఆప్యాయంగా పలకరించేవారన్నారు. అందుకే ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. స్వతహాగా రచయిత అయిన నెహ్రూ తన కుమార్తెకు రాసిన ఉత్తరాల్లో పిల్లలు ఎలా ఉండాలి? ఎలాంటి విషయాలు నేర్చుకోవాలి? సమాజంలో మంచి, చెడులను ఎలా గ్రహించాలి? సమస్యలను ఎలా అధిగమించాలి తదితర అంశాలను కూలంకషంగా వివరించడం జరిగిందన్నారు.బాలల దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, బాలల హక్కులు, వారి సంక్షేమం మరియు వారి భవిష్యత్తు భద్రత గురించి ఆలోచించడానికి సమయం దొరికిన సందర్భంగా చెప్పవచ్చన్నారు. నేడు పిల్లల బాల్యం అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని ముఖ్యంగా సాంకేతిక ప్రపంచం, సామాజిక మాధ్యమాలు, స్మార్ట్‌ఫోన్‌లు, కంప్యూటర్‌ల దుష్ప్రభావాలలో చాలా మంది పిల్లలు చిక్కుకుపోతున్నారన్నారు. ఈ సమస్యల నుంచి వారిని గట్టెక్కించేందుకు మార్గాలను వెతకడంతోపాటు పిల్లల మనసు, ఆలోచనలు, భావాలను మనం గౌరవించాలన్నారు. పిల్లల బాల్యం వారి జీవితంలో అత్యంత విలువైనదని వారికి సరైన మార్గదర్శకత్వం, ప్రేమ, పాఠశాల విద్యను అందించడంతో పాటు, వారిలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి మాట్లాడుతూనెహ్రూ పిల్లల అభివృద్ధి కోసం అనేక సంస్కరణలు అమలు చేశారని అన్నారు. ఆయన కుటుంబం అంతా ప్రజల కోసం, దేశం కోసం త్యాగం చేశారని అన్నారు..వారిని ఆదర్శంగా తీసుకొని పిల్లలు అందరూ ఉన్నత చదువులు చదివి దేశానికి సేవలు అందించాలని వారు కోరారు.బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖనం తోపాటు వివిధ క్రీడా పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో , జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ రెడ్డి రాణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సేవకులు సమాజానికి ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలి




రాయల్ జర్నలిజం (రాయచోటి), నవంబర్ 14:స్వచ్ఛంద సేవకులు సమాజానికి ఉపయోగపడే మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేపట్టాలని టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం రాయచోటి పట్టణంలోని పిసిఆర్ ఫంక్షన్ హాల్ నందు బాలల దినోత్సవం సందర్భంగా సోమల రాజు ఫౌండేషన్ వారి 12వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి




మాట్లాడుతూ.... స్వచ్ఛంద సేవకులు రాయచోటి నియోజకవర్గంలో పేదలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సోమల రాజు ఫౌండేషన్ వారు గత ఎన్నో సంవత్సరాలుగా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టి మంచి గుర్తింపు పొందారన్నారు. రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవకులకు, చిన్నారులకు బాలల దినోత్సవం సందర్భంగా అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో గాలివీడు మండలంలో 108 డ్రైవర్ గా పని చేస్తూ ఎంతోమందికి బ్లడ్ హెల్ప్ చేస్తున్నటువంటి యెద్దుల రామాంజులు ఈరోజు సోమరాజులు ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నేషనల్ అవార్డు తీసుకోవడం జరిగింది

## ఘనంగా శాఖ గ్రంథాలయ దినోత్సవం వేడుకలు



రాయల్ జర్నలిజం (కాకుమాను) 57వ జాతీయ గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా గురువారం కాకుమాను శాఖా గ్రంథాలయము నందు వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. శాఖా గ్రంథాలయ అధికారి మోహనరావు విద్యార్థినీ విద్యార్థులకు గ్రంథాలయ ప్రాముఖ్యతను వివరించి, శాఖా గ్రంథాలయము నందు అందుబాటులో ఉన్న పలు పుస్తక ప్రాముఖ్యతను పలువురికి వివరించారు. పండిట్ జవహర్లాల్ నెహ్రూ మన దేశానికి మొట్టమొదట ప్రధాని జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. కావున ఆ మహానుభావుడి జయంతి ని పురస్కరించుకొని బాలల దినోత్సవం జరుపుకొను విశేషాలు వివరించారు. ఈనెల 20వ తేదీ వరకు జరుగు గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులకు పలు క్రీడా పోటీలు, వ్యాసరచన వంటి పలు పోటీలను నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి తెలిపారు.

## ఆదిమూలం సుబ్బమ్మ దశదినకర్మకాండలో పాల్గొన్న టిడిపి నాయకులు



లక్కిరెడ్డిపల్లి రాయల్ జర్నలిజం నవంబర్14( అన్నమయ్య జిల్లా): లక్కిరెడ్డిపల్లె మండలం మర్రిచెట్టు దగ్గర ఉన్నటువంటి తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలపు రామచంద్ర మాతృమూర్తి ఆదిమూలపు సుబ్బమ్మ పెద్దకర్మకు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి మరియు మండిపల్లి రాహుల్ రెడ్డి గారు హాజరై నివాళి నివాళులర్పించారు. అనంతరంకుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలి పారు. ఈ కార్యక్రమంలో రాయచోటి తెలుగుదేశం నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డిమరియు రాహుల్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ , ఆదిమూలం కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు. మండిపల్లి లక్ష్మిప్రసాద్ రెడ్డి




లక్కిరెడ్డిపల్లి రాయల్ జర్నలిజం నవంబర్14( అన్నమయ్య జిల్లా): లక్కడిపల్లి మండలం ఏపీ మోడల్ స్కూల్ నందు మన దేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మి ప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి లక్ష్యాలను చేదించేందుకు ప్రణాళిక నేర్పరచుకొని కలలు సహకారం చేసుకోవాలని దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారు పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కావున విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ఉన్నత స్థానాలకు చేరాలన్నారు. వివిధ విభాగాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు బహుమతులు ప్రధానం చేశారు. మోడల్ స్కూల్ చైర్మన్ విశ్వనాథ్ గారు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని ప్రతిభావంతమైన ఉపాధ్యాయులు ఉన్నారని, ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్ని సౌకర్యాలతో కూడిన తరగతులు ఉన్నాయని విద్యార్థులు ఉన్నత లక్షణాలు చేరుకోవాలని అన్నారు. మండల యువ నాయకుడు మోహన్ తో పాటు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శివశంకర్ రెడ్డి , ఉపాధ్యాయులతో పాటు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు

రాయల్ జర్నలిజం
దినపత్రిక ROYAL JOURNALISM

# బాలలంతా పాఠశాలల్లోనే ఉండాలి, వారి హక్కులను పరిరక్షించాలి: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 14: బాలల దినోత్సవం సందర్భంగా బాపట్ల పట్టణంలో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ గురువారం జెండా ఊపి ప్రారంభించారు. తొలుత బాల సదన్ వద్ద ఏర్పాటుచేసిన చాచా నెహ్రూ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు. మహిళా, శిశు సంక్షేమశాఖ, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీ బాల సదన్ నుంచి పాత బస్టాండ్ కూడలి వరకు సాగింది. అనంతరం పాత బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించారు. బాలలను పనికి పంపవద్దు-బడికి పంపాలని, నేటి బాలలే-రేపటి పౌరులని బాల సదన్ లోని చిన్నారులు నినదించారు. బాలలకు విద్యానందించే బాధ్యత ప్రభుత్వా




నిదేనని జిల్లా కలెక్టర్ చెప్పారు. బాలల హక్కులను పరిరక్షించాలి, అత్యంత అపురూపంగా బాలలను పెంచాలని కలెక్టర్ సూచించారు. విద్య హక్కు చట్టం అమలులో భాగంగా చిన్నారులందరికీ ఉచిత విద్య అందించాలన్నారు. బాల బాలికలకు సమానంగా విద్యను అందించాలని, సమాన హక్కులు వారికి కల్పించాలన్నారు. వారి హక్కులు ఉల్లంఘనకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో బాలలు ఎదిగే అవకాశాలు కల్పించాలన్నారు. బాలల హక్కులు పరిరక్షిస్తూ... వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. బాలలను పనికి పంపవద్దు, ఏ ప్రాంతంలోనైనా బడి ఈడు పిల్లలు బడి వెలుపట ఉండరాదన్నారు. ఎక్కడైనా... ఎప్పుడైనా బాలలు పనిలో ఉన్నట్టు కనిపిస్తే ప్రజలు నేరుగా 1098 చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలన్నారు. బాలికల అక్రమ రవాణా అరికట్టాలని ఆయన సూచించారు. పిల్లలను చదివిస్తే ఆర్థిక ఇబ్బందులంటూ పాఠశాలలకు పంపకుండా ఇంట్లోనే ఉంచడం నేరంగా పరిగణించాల్సి ఉంటుందన్నారు. నిరుపేదలకు సైతం ఉచితంగా విద్య, వసతి కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. బాలల భవిష్యత్తును కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమా, డీఈవో పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, బాపట్ల ఆర్డీఓ పి గ్లోరియా, మున్సిపల్ కమీషనర్ రఘునాథరెడ్డి, తహసిల్దార్ సలీమా, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత..

- ***బాలల సంరక్షణ.. సామాజిక బాధ్యత..విద్యార్థి దశలో 10వ తరగతి పునాదిలాంటిది..***
- ***బాలల దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.***



ఏలూరు రాయల్ జర్నలిజం నవంబర్ 14: బాలలకు సురక్షితమైన, సంతోషకరమైన భవిష్యత్ ను అందించడం ద్వారా బాధ్యతగల పౌరులుగా నిలిపేందుకు ప్రతిఒక్కరూ అండగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఈదర సుబ్బమ్మదేవి నగర బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ముఖ్య అతిథిగా పాల్గొన్నా రు. ఈ సందర్బంగా చిన్నారులతో కలిసి జ్యోతి ప్రజ్వలనచేసి బాలల దినోత్సవం-బాలల హక్కుల దినోత్సవాన్నికలెక్టర్ ప్రారంభించారు. అనంతరం పలువురు విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. బాలల దినోత్సవం సందర్బంగా బాలలతో కలిసి కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా కృషిచేస్తుందన్నారు. కష్టపడి, ఇష్టపడి చదవడం ద్వారా విజయం అందిపుచ్చుకోవచ్చని విద్యార్థులకు ఆమె హితవు పలికారు. చదవుతోనే వ్యక్తిత్వం, సామాజిక అభివృద్ధి, ఆర్థికాభివృద్ధి సాధించగలమన్నారు. విద్యార్థి దశలో 10వ తరగతి పునాదిలాంటిదని ఈ సమయంలో విద్యపై అశ్రద్ధ చేయకుండా చదువుపైనే తమ మనస్సు ఉంచాలన్నారు. క్రమశిక్షణ అంకితభావంతో ఎంతటి ఉన్నతస్థాయికైనా ఎదగవచ్చన్నారు. తమకు నచ్చిన సబ్జెక్ట్ లను ఎంచుకొని అందుకు అనుగుణంగా భవిష్యత్ లక్ష్యా లను నిర్దేశించు కోవాలన్నారు. విద్యతో పాటు మంచి పుస్తకాలను చదవడం, అదే విధంగా ఏదోఒక క్రీడారంగంపై అభిరుచి పెంచుకోవాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక స్థైర్యం, శారీరక ధృఢత్వం వంటి ఎన్నోరకాల ప్రయోజనాలు కలుగుతాయన్నారు. బాలికల సంరక్షణలో గతంలోకన్నా ప్రస్తుతం ఎన్నో రక్షణ చర్యలు కల్పించబ డ్డాయన్నారు. తమకు ఏదైనా ఆపద సంభవించిన సమయంలో 1098 కి ఫోన్ చేస్తే అవసరమైన రక్షణ చర్యలు తీసుకోబడతాయన్నారు. రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ సభ్యులు జె. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బాలల హక్కులను సక్రమంగా అమలు చేసేందుకు కమీషన్ ఫర్ ప్రొటెక్షన్ చైల్డ్ రైట్స్ -2005 చట్టాన్నిఏర్పాటు చేసిందన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా బాల బాలికల రక్షణ, సంరక్షణకు ఎన్నో చర్యలు తీసుకోబడ్డా యన్నారు. బాల బాలికల రక్షణకోసం బాలల న్యాయరక్షణ, సంరక్షణ, బాలలపై లైంగిక వేధింపుల నిరోధక, బాలలకు ఉచిత నిర్బంధ విద్యాహక్కు, ఇతర చట్టాలు తీసుకురాబడ్డాయన్నారు. బాలబాలికలు చదువుపైనే శ్రద్ధచూ పాలన్నారు. అనవసరమైన ఇతర వ్యాపకాలపై దృష్టి పెట్టవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి కె. పద్మావతి, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, మున్సిపల్ కమీషనరు ఎ. భానుప్రతాప్, డిసిపివో సిహెచ్. సూర్యచక్రవేణి, జిల్లా బాలికాభివృద్ధి అధికారి నజియా సుల్తానా, పలువురు విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పసలపాటి భూపతి యాదవ్ కు భారత సేవా రత్న పురస్కారం




రాయల్ జర్నలిజం (రాయ చోటి) : నవంబర్ 14: నిస్వార్థంగా సేవ చేసిన వారు కొందరైతే పూట గడవని స్థితి నుంచి పది మంది ఆకలి తీర్చే స్థాయికి ఎదిగిన వారు మరికొందరని రవాణా శాఖ మరియు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక పిసిఆర్ గ్రాండ్ నందు చిల్డ్రన్స్ డే సందర్బంగా ఉమ్మడి రాష్ట్రము లోని స్వచ్ఛంద సంస్థలకు సోమల రాజు ఫౌండేషన్ అధ్యక్షుడు సోమల శివరాజు అధ్యక్షతన జాతీయ అవార్డులు అందచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి సంస్థల నిర్వహకులను సన్మానం చేశారు. అన్నమయ్య జిల్లాలోని మీ నేస్తం సేవ సంస్థకు భారత సేవా రత్న అవార్డు పసలపాటి భూపతి యాదవ్ లభించింది.ప్రశంషాపత్రం, జ్ఞాపికతో పాటు శాలువాతో ఫౌండేషన్ నిర్వాహకులు సన్మానించారు.ఈ సందర్బంగా పసలపాటి భూపతి యాదవ్ మాట్లాడుతు సమాజం పట్ల బాధ్యత మరింత పెంచిందని అన్నారు. పేదల బాగు కోసం కృషి చేస్తున్న మా సంస్థ అంకిత భావాన్ని గుర్తించి జాతీయ స్థాయి అవార్డు అందించడం పట్ల సోమల రాజు ఫౌండేషన్ అధ్యక్షుడు శివ రాజుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు.

# ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ నుండి రక్షణ: డాక్టర్ శివ ప్రతాప్




రాయల్ జర్నలిజం (రాయచోటి) నవంబర్ 14: ముందుగా గుర్తించి క్యాన్సర్ ని సులభంగా తరిమికొట్టాలని, అందుకు అందుకు అందరి సహాయ సహకారాలు అవసరమని, జిల్లా ఆర్.బి.యస్.కె, %డ% యన్. సి.డి,కార్యనిర్వాహన అధికారి డా: శివప్రతాప్ అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఆరోగ్య సర్వే ఎన్ సి డి 3.0 భాగంగా ఇంటి వద్దనే చేపట్టే అందరికీ క్యాన్సర్ పరీక్షలు కార్యక్రమాన్ని ఆయన పీలేరులో గురువారం బుప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ నేటి నుండి ఇంటింటికి వచ్చే ఆరోగ్య అధికారులచే సమగ్ర ఆరోగ్య స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకుని, అంతర్గతంగా దాగివున్న వివిధ ఆరోగ్య సమస్యల నిర్ధారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని,లక్షణాలు తెలియని కొన్ని రకాల క్యాన్స ర్లు,డయాబెటిస్, అధిక రక్తపోటు, హిమోగ్లోబిన్, నిర్ధారణతో పాటు ,మంచి ఆరోగ్యం మనకు ఎలా స్వాంతమో మొదలగు జీవననైపుణ్యాలు ఆరోగ్య సిబ్బంది విషధికరిస్తారని,ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వ్యాధుల రహిత ఆంధ్రప్రదేశ్ కు సహకరిస్తారని డా: శివప్రతాప్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి, తలుపుల వైద్యాధికారి డా:చంద్రశేఖర్, హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కుసుమ, ఏఎన్ఎం భార్గవి,రేణుక, సి.హెచ్.ఓ లు చంద్రకళ, రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



రాయల్ జర్నలిజం (కాకుమాను) మండల పరిధి గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని జరుపుకొను బాలల దినోత్సవం ఆయా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులకు వివరించారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ జయంతిని, మరియు స్వాతంత్రంలో పాల్గొన్నటువంటి ప్రముఖులను ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. మండల పరిధిలోని పెద్దివారిపాలెం గ్రామంలో బాలల దినోత్సవం పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ కాండ్రు అరుణకుమారి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వల్లూరి అశోక్, మాజీ సర్పంచ్ చెన్నుపాటి శ్రీనివాసరావు పాల్గొని బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా దిగుమతి చేయించాలి

తణుకు , నవంబర్ 14: :మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా దిగుమతి చేయించాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు.బుధవారం తణుకు మండలం వేల్పూరు గ్రామంలో శ్రీ ధనలక్ష్మి రైస్ మిల్లును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్రం నుండి వచ్చిన రసీదులను, రిజిస్టర్లను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. గోడౌన్ లో ఉన్న ధాన్యం నిల్వల నెట్టలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని వాహనాల ద్వారా మిల్లులకు వచ్చాక ఆలస్యం లేకుండా దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కస్టోడియన్ అధికారులను, మిల్లర్ల గుమస్తాలను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా దిగుమతులుకాగానే రసీదును క్లియర్ చేయాలని అన్నారు. సకాలంలో ధాన్యము దింపుకొని కొనుగోలు ప్రక్రియ విజయవంతం అయ్యేలా రైస్ మిల్లర్లు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై పూర్తి పర్యవేక్షణకు అవసరమైన చోట్ల క్షేత్రస్థాయిలో మండలాలు వారిగా ప్రత్యేక అధికారులను నియమించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఫోన్ ద్వారా రైతులు సందేహాలపై తగిన సలహాలు, సమాచారం పొందుటకు మరియు వారి ఫిర్యాదులు చేయుటకు, వాటి పరిష్కారం కొరకు జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 8121676653 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంలో ఇరగవరం తహసిల్దార్ ఎం.సుందర్రాజు, కస్టోడియన్ అధికారి ఆకుల గోపాలకృష్ణ, శ్రీ ధనలక్ష్మి రైస్ మిల్లు యజమాని, గుమ్మస్తాలు, తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలోనే సభ్యత్వ నమోదులో రాజంపేట 7 వ స్థానం నిలవడం చాలా సంతోషం!

***రాజంపేట నియోజకవర్గ టీడీపీ శుభవాసి బాలసుబ్రమణ్యం***






రాయల్ జర్నలిజం (రాజంపేట)నవంబర్ 14: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు సీఎం మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పిలుపుమేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా ఎన్నడూ లేనివిధంగా యువత మరియు పెద్దలు ఉత్సాహంతో సభ్యత్వ నమోదు చేసుకోవడం బాధ్యతగా భావించి ఒక తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు అయ్యి అందుకు సంతోష్ వ్యక్తంతో ప్రతి ఒక్కరూ సభ్యత్వం స్వీకరిస్తున్నరు .ఇందులోని భాగంగా 18 రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా 26 లక్షల సభ్యత్వాలు మైలురాయిని దాటడం శుభసూచికమని సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ,విద్య మరియు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.రాష్ట్ర స్థాయిలో సభ్యత్వ నమోదులో రాజంపేట 7 వ ర్యాంక్ కు రావడం గొప్ప అదృష్టం..ఇది ఒక పెద్ద కల..ఇంతటి గొప్ప విజయం సాధించిన ఇన్చార్జి శ్రీ సు గవాసి సుబ్రమణ్యం అన్న గారికి హృదయ పూర్వక ధన్యవాదాలు.. జోనల్ లో కూడా సభ్యత్వ నమోదాల్లో 1 వ స్థానంలో దూసుకుపోతున్న రాజంపేట నియోజకవర్గం. మరియు అన్నమయ్య జిల్లాలోనే 1 వ స్థానంలో రాజంపేట నియోజకవర్గ నిలవడం 18 రోజుల్లోనే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి యువత మరియు పెద్దలు అందరూ ఇప్పటివరకు 36000 వేల సభ్యత్వాలు చేపించడం జరిగింది. రాజంపేట నియోజకవర్గంలో రాష్ట్రంలో 7 స్థానం వచ్చినందుకు ఒంటిమిట్ట మండల నాయకులు పదఅధికారులు కార్యకర్తలు సంతోష్ వ్యక్తం చేసినారు.

# జాతీయ సేవా అవార్డుతో మరింత బాధ్యత: అవార్డు గ్రహీత సురేంద్రా రెడ్డి




రాయల్ జర్నలిజంరాయచోటి నవంబర్ 14 :నిస్వార్థంగా సేవ చేసిన వారు కొందరైతే పూట గడవని స్థితి నుంచి పది మంది ఆకలి తీర్చే స్థాయికి ఎదిగిన వారు మరికొందరని రవాణా శాఖ మరియు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక పిసిఆర్ గ్రాండ్ నందు చిల్డ్రన్స్ డే సందర్బంగా ఉమ్మడి రాష్ట్రము లోని స్వచ్ఛంద సంస్థలకు సోమల రాజు ఫౌండేషన్ అధ్యక్షుడు సోమల శివరాజు అధ్యక్షతన జాతీయ అవార్డులు అందచేసిన కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసి సంస్థల నిర్వహకులను సన్మానం చేశారు. అన్నమయ్య జిల్లాలోని విఆర్డిఎస్ సంస్థకు డాక్టర్ అబ్దుల్ కలాం నేషనల్ బెస్ట్ సొసైటీ సర్వీసెస్ అవార్డు సురేంద్రారెడ్డికి లభించింది.ప్రశంషాపత్రం, జ్ఞాపికతో పాటు శాలువాతో ఫౌండేషన్ నిర్వాహకులు సన్మానించారు.ఈ సందర్బంగా విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి మాట్లాడుతు సమాజం పట్ల బాధ్యత మరింత పెంచిందని అన్నారు. పేదల బాగు కోసం కృషి చేస్తున్న మా సంస్థ అంకిత భావాన్ని గుర్తించి జాతీయ స్థాయి అవార్డు అందించడం పట్ల సోమల రాజు ఫౌండేషన్ అధ్యక్షుడు శివ రాజుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్రములోని స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


రాయల్ జర్నలిజం దినపత్రిక ROYAL JOURNALISM

# చేపల కోసం వల వేసిన జాలర్లు.. అందులో చిక్కింది చూసి స్టన్




అమరావతి :వల వేసేముందు ప్రతిసారి జాలర్లు గంగమ్మకు మొక్కుముంటారు. దండిగా చేపలు పడాలని.. అరుదైన చేపలు చిక్కి కాసులు పంట పండాలని ఆశపడుతుంటారు. ఫేట్ బాగుంటే..వారు అనుకున్నట్లే జరుగుతుంది. కానీ ఒక్కోసారి సీన్ రివర్స్ అయి.. అసలుకే మోసం వస్తుంది. నెల్లూరు సమీపంలో 100 కిలోల బరువున్న రాకెట్ శకలం చెన్నై జాలర్ల వలకు చిక్కింది. దాన్ని కష్టం మీద ఒడ్డుకు చేర్చారు. కాసిమేడు మత్స్యకార సంఘం వారు ఈ వార్తను వెంటనే పోలీసులకు చేరవేశారు. ఆ వస్తువు ఓ ప్రైవేట్ ఏరోస్పేస్ కంపెనీకి చెందినదనే అనుమానంతో తదుపరి పరిశీలన నిమిత్తం పోలీసులకు అప్పగించారు. గత నెలలో డ్రైవర్ వెంకట్రామన్ నేతృత్వంలో మత్స్యకారుల బృందం బోటులో సముద్రంలోకి వెళ్లింది. చేపలు పట్టేందుకు నెల్లూరు సమీపంలోని నిజాంపట్టణం వరకు వారు చేరుకున్నారు. అక్కడ చేపలు బాగా చిక్కుతా యని భావించి వల వేశారు. వల బరువు అసాధారణంగా అనిపించడంతో.. మస్త్ చేపలు చిక్కాయని ఆశపడ్డారు. పైకి లాగి చూడగా.. వలలో కనిపించింది చూసి బిత్తరపోయారు. అది దాదాపు 100 కిలోల బరువున్న రాకెట్ శకలం. దాన్ని ఒడ్డుకు తీసుకొచ్చేసరికి తల ప్రాణం తోకకు వచ్చింది. ఆ రాకెట్ శకలం కారణంగా తమ వలలు దెబ్బతిన్నాయని, మరమ్మతులకు కనీసం 30,000 ఖర్చు అవుతుందని జాలరి దినేష్‌కుమార్ తెలిపారు. మత్స్యకారులు దానిని తిరిగి కాసిమేడుకు తీసుకొచ్చారు. పోలీసులు, మత్స్యశాఖ అధికారులు వెళ్లి.. ఆ వస్తువును పరిశీలించారు."దానిపై బార్నాకిల్స్ ఉన్నాయి, ఇది సముద్రంలో దాదాపు మూడు నెలలు క్రితం పడి ఉండవచ్చని తెలుస్తోంది. దానిపై గుర్తులు, సంఖ్యలు ఉన్నాయి, ఇది ప్రైవేట్ డిఫెన్స్ లేదా ఏరోస్పేస్ సంస్థకు చెందినదని సూచిస్తుంది. మేము దానిని ఫిషింగ్ హార్బర్ పోలీసులకు అప్పగించాము." అని మత్స్యశాఖ అధికారి ఒకరు తెలిపారు.ఫిషింగ్ హార్బర్ స్టేషన్‌కు చెందిన ఒక పోలీసు అధికారి మాట్లాడుతూ.. టెస్టింగ్ సమయంలో ఈ రాకెట్ శకలం సముద్రంలో పడి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. దీంతో మెరైన్ పోలీసులు, నేవీ, కోస్ట్ గార్డులను అప్రమత్తం చేశారు. "నావికాదళం నుండి కొంతమ ంది అధికారులు దీనిని తనిఖీ చేయడానికి వచ్చారు, కానీ అది వారిది కాదని వారు ధృవీకరించారు" అని పోలీసులు తెలిపారు. ఆ రాకెట్ శకలంలో గైడెన్స్ వ్యవస్థ, ట్రిగ్గరింగ్ మెకానిజం, ఫ్యూజ్‌లు% ఘన లేదా ద్రవ ఇంధనం లేవని అధికారులు నిర్ధారించారు. దాని ఖచ్చితమైన స్వభావాన్ని గుర్తించడానికి సమగ్ర విచారణ అవసరమని తెలిపారు.

# వెంటాడుతున్న సునీత - అవినాశ్ మెడకు ఉచ్చు..!



అమరావతి : కడప ఎంపీ అవినాశ్ రెడ్డి మెడకు ఉచ్చు బిగుస్తోంది. వైఎస్ వివేకా కేసులో ఉక్కిరి బిక్కిరి అయిన అవినాశ్ పై ఇప్పుడు సునీత మరో కేసుకు సిద్దమయ్యారు. ఇప్పటికే సోషల్ మీడియా పోస్టుల్లో ఎంపీ ప్రమేయం ఉందనే ఆరోపణలు ఉన్నాయి.ఈ కేసులో నిందితులు ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా అవినాశ్ రెడ్డి పీఏ రాఘవరెడ్డిని పట్టుకునేందుకు పోలీసులు గాలిస్తున్నారు. ఇప్పుడు సునీత తాజా ఫిర్యాదుతో అవినాశ్ పైన తీసుకునే చర్యల పై ఉత్కంఠ పెరుగుతోంది.

**పోలీసుల విచారణలో :**

వర్రా రవీందర్ రెడ్డి సోషల్ మీడియా పోస్టుల కేసులో ఇచ్చిన వాంగ్మూలం సంచలనంగా మారింది.వైఎస్ షర్మిల, వైఎస్ విజయమ్మ, వైఎస్ సునీతపై పెట్టిన పోస్టుల వెనుక ఎంపీ అవినాశ్ రెడ్డి పీఏ రాఘవ రెడ్డి తనకు కంటెంట్ ఇచ్చారని రవీందర్ రెడ్డి చెప్పుకొచ్చారు. దీంతో, రాఘవరెడ్డిని అరెస్ట్ చేసేందుకు పోలీసులు చర్యలు ప్రారంభించారు. అవినాశ్ రెడ్డి సూచనల మేరకే పీఏ రాఘవ రెడ్డి ఈ పోస్టులు పెట్టారని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. దీంతో, రాఘవరెడ్డిని అరెస్ట్ చేసిన తరువాత ఈ కేసులో అవినాశ్ రెడ్డిని విచారించే అవకాశం ఉందని తెలుస్తోంది.

**అవినాశ్ పై ఫిర్యాదు** : అయితే, ఈ పోస్టుల విషయంలో సునీత, షర్మిల హైదరాబాద్ లో ఫిర్యాదు చేయటంతో తాము చర్యలు తీసుకోలేకపోయామని పోలీసులు చెబుతున్నారు. ఇక్కడ ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు ఉంటాయని వెల్లడించారు. పరారీలో ఉన్న అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డిని పట్టుకొని విచారిస్తే ఆయన ఇచ్చే వాంగ్మూలం ఈ కేసులో మరింత కీలకంగా మారనుంది. అయితే, వర్రా రవీందర్ రెడ్డి చెప్పిన అంశాలతో ఇప్పుడు సునీత నేరుగా ఎంపీ అవినాశ్ పైన ఫిర్యాదుకు సిద్దమయ్యారు. ఈ మేరకు ఇప్పటికే న్యాయ నిపుణులతో చర్చలు చేస్తున్నారు.

**సునీత ఎంట్రీతో** : పులివెందులలో నేరుగా అవినాశ్ పైన ఫిర్యాదు చేయాలని సునీత నిర్ణయించారు. అవినాష్ రెడ్డి పై ఏవిధంగా కేసు పెట్టాలనే అంశం పైన న్యాయనిపుణుల సలహా తీసుకున్నారు. అవినాష్ రెడ్డి ప్రమేయాన్ని నిర్ధారించే ఆధారాలను పోలీసులకు అందించేందుకు సిద్దమైనట్లు తెలుస్తోంది. అటు ఎంపీ రాఘవరెడ్డి.. ఇటు ఇప్పుడు సునీత చేసే ఫిర్యాదుతో అవినాశ్ మెడకు ఉచ్చు బిగిసినట్లేనని భావిస్తున్నారు. సునీత ఇచ్చే ఫిర్యాదులో పేర్కొనే అంశాలు.. ఆధారాలు అవినాశ్ పైన కేసుకు కీలకంగా మారనున్నాయి. దీంతో.. పులివెం దులలో ఇప్పుడు అవినాశ్ విచారణ అంశం రాజకీయంగా ఉత్కంఠగా మారుతోంది.

# కేసులు పెట్టడంలో తప్పేముంది: హైకోర్టు




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో సోషల్ మీడియాలో పోస్టుల వ్యవహారంపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియా పోస్టులపై పోలీసులు కేసులు పెడుతున్నారంటూ పిల్ దాఖలు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది.సోషల్ మీడియా యాక్టివిస్టులపై పోలీసులు మూకుమ్మడిగా కేసులు నమోదు చేస్తున్నారంటూ జర్నలిస్టు విజయబాబు దాఖలు చేసిన పిల్‌పై హైకోర్టులో విచారణ జరగ్గా.. ఈ కేసులకు సంబంధించి పిల్ వేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అసభ్యకర పోస్టులు పెట్టినవారిపై పోలీసులు కేసులు పెడితే తప్పేంటని ప్రశ్నించింది.చివరికి న్యాయమూర్తులను కూడా అవమానపర్చేలా పోస్టులు పెట్టారని హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది.

**అలాంటి ఉత్తర్వులు ఇవ్వలేం**

సోషల్ మీడియా పోస్టులుపై పోలీసుల చర్యలను నిలువరిస్తూ ఎలాంటి బ్లాంకెట్ ఉత్తర్వులు ఇవ్వలేమని ఏపీ హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఒకవేళ పోలీసులు పెట్టిన కేసులపై అభ్యంతరం ఉంటే సంబంధిత వ్యక్తులు నేరుగా కోర్టును ఆశ్రయించొచ్చని తెలిపింది. సోషల్ మీడియా వేదికగా అసభ్యకర పోస్టులు పెడుతున్న వారిపై.. పోలీసులు చట్టనిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తుంటే తాము ఎలా నిలువరించగలమని వ్యాఖ్యానించింది. పిల్‌కు సంబంధించి తగిన ఉత్తర్వులు ఇస్తామని ధర్మాసనం తెలిపింది. వారం రోజులుగా ఆంధ్రప్రదేశ్ పోలీసులు సోషల్ మీడియాలో అసభ్యకరమైన, అభ్యంతకరమైన పోస్టులు పెట్టేవారిపై చర్యలు తీసుకుంటోంది. వరుసగా కేసులు నమోదు చేస్తూ.. పలువుర్ని అరెస్ట్ చేసింది. మరికొందరికి విచారణకు రావాలని నోటీసులు జారీ చేస్తున్నారు. వీరిలో ఎక్కువమంది వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులు ఉన్నారు. అంతేకాదు పలువురు వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా ఇంఛార్జ్‌లపైనా కేసులు నమోదయ్యాయి. దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ, పోసాని వంటి వారిపై కూడా పోలీసులు కేసులు నమోదు చేశారు .

**వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు: హోంమంత్రి**

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఏపీ హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. వైసీపీ నేతలు ఎలాంటి వ్యక్తులకు మద్దతిస్తున్నారో ఆలోచించుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో కొందరి పోస్టులు చూస్తే దారుణంగా ఉన్నాయన్నారు. జడ్జిలు, వారి కుటుంబ సభ్యులను కూడా నోటికి వచ్చినట్టు మాట్లాడారాని ఇది సహించే విషయం కాదని అనిత ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులపై కోర్టు కూడా మొట్టికాయలు వేసిందన్నారు. తిరుపతి జిల్లాలో జరిగిన ఘటనపై తప్పుడు ప్రచారం చేశారని... ఆ తర్వాత పోస్టులు డిలీట్ చేశారని అన్నారు. అయినా, వారిని వదిలిపెట్టబోమని... కేసులు నమోదు చేస్తామన్నారు. మహిళలను ఏదైనా అంటే రాయలసీమ వాసులు ఊరుకోరని... సొంత తల్లిని, చెల్లిని తిట్టినవారిని జగన్ ఏంచేయలేకపోయారని అన్నారు. మీ తల్లిని, చెల్లిని తిట్టిన వారిని మేం అరెస్టులు చేస్తున్నామని హోం మంత్రి తెలిపారు.

# పెన్షనర్లకు వరం.. ఐరిస్‌తో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్, మొబైల్‌లోనే సమర్పించే అవకాశం



అమరావతి : కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు తీపి కబురు.. ఏటా నవంబర్‌లో పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించడం ప్రహసనంగా ఉంటుంది.వృద్ధాప్యంలో పెన్షనర్ బతికే ఉన్నామంటూ ధృవీకరణ సమర్పించాల్సి ఉంటుంది. గతంలో పెన్షనర్లు బ్యాంకుల్లో లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించాల్సి వచ్చేది. ఆధార్ అందుబాటులోకి వచ్చిన తర్వాత కొన్నేళ్లుగా జీవన్ ప్రమాణ్‌లో బయో మెట్రిక్ నమోదు చేస్తున్నారు. పిపిఎఫ్ ఖాతాలతో ఆధార్ సంఖ్యను అనుసంధానించి వాటి ఆధారంగా పెన్షనర్ల లైఫ్ సర్టిఫికెట్లను అమోదిస్తున్నారు.

**ఇక డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్...**

పెన్షనర్లు నడవగలిగిన స్థితిలో ఉంటే ఫర్లేదు కానీ వయసు మళ్లిన వారికి మాత్రం లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించడం పెద్ద శ్రమే అవుతోంది. దీనికి పరిష్కారంగా కేంద్ర ప్రభుత్వ జీవన్ ప్రమాణ్, ఉడాయ్‌లు సంయుక్తంగా ఫేషియల్ రికగ్నేషన్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించే అవకాశం కల్పిస్తున్నాయి. ఐరిస్ ద్వారా ఇందులో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించవచ్చు.పెన్షనర్లు ఇకపై ఇంటి నుంచి లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించవచ్చు. మొబైల్ ఫోన్ ఉంటే చాలు సొంతంగా లైఫ్ సర్టిఫికెట్‌ను సమర్పించడాని అనుమతిస్తున్నారు.పెన్షనర్ మొదట తమ ఫోన్లో ఆధార్ ఫేస్ ఆర్‌డి యాప్‌ను తమ ఫోన్లో ఇన్‌స్టాల్ చేయాల్సి ఉంటుంది. అందులో తమ వివరాలను ధృవీకరించాల్సి ఉంటుంది.తర్వాత జీవన్ ప్రమాణ్ ఫేస్ అప్లికేషన్ ఇన్‌స్టాల్ చేయాల్సి ఉంటుంది.ఇందులో ఆపరేటర్ ధృవీకరణ పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇక్కడ పెన్షనర్‌నే ఆపరేటర్‌గా పరిగణించాలి.చివరగా పెన్షనర్ ధృవీకరణ చేయాల్సి ఉంటుంది. ఇందుకు జీవన్ ప్రమాణ్ యాప్‌లో వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. అందులో వ్యక్తిగత వివరాలను నమోదు చేయాలి. ఆధార్ కార్డు, ఆధార్ నంబర్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. ఆధార్ కార్డుతో అనుసంధానించి ఉన్న మొబైల్ నంబర్‌కు ఓటీపీ అందుతుంది.డిజిటల్ జీవన్ ప్రమాణ్ సమర్పించడానికి పెన్షనర్ పేరు ఆధార్ కార్డు వివరాలతో సరిపోలాల్సి ఉంటుంది. పెన్షన్ రకాన్ని వెల్లడించాలి.పెన్షన్ జారీ చేసిన వివరాలను నమోదు చేయాలి. ఎవరి ద్వారా పెన్షన్ అందుకుంటున్నారో పేర్కొనాలి.తర్వాత పిపిఓ నంబర్‌ను ఎంటర్ చేయాలి. పెన్షన్ అకౌంట్ నంబర్ తెలుపాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఆ వివరాలను ధృవీకరిస్తున్నట్టు టెక్ చేయాల్సి ఉంటుంది. చివరగా సబ్‌మిట్ బటన్ నొక్కాలి. లైఫ్ సర్టిఫికెట్ విజయవంతంగా సమర్పిస్తే మొబైల్ నంబర్‌కు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించినట్టు సందేశం అందుతుంది.

**కెమెరా నాణ్యత స్పష్టంగా ఉండాలి...**

ఇంటి నుంచి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేయడానికి మొబైల్ కెమెరా నాణ్య బాగుండాల్సి ఉంటుంది. గూగుల్ ప్లే స్టోర్ రివ్యూలను బట్టి కేవలం నాణ్యమైన మొబైల్ కెమెరాలతో మాత్రమే ఫేస్ రికగ్నేషన్ సాధ్యమవుతున్నట్టు ఈ యాప్‌లను ఇప్పటికే వినియోగించిన వారు పేర్కొన్నారు. ప్లే స్టోర్ రివ్యూలో ఎక్కువ మంది సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటున్నట్టు పేర్కొన్నారు.యాప్‌లో మొబైల్ కెమెరాను ముఖానికి దగ్గరగా కంటి పాపను గుర్తించేలా పెట్టినపుడు మాత్రమే ఉడాయ్ ఫేస్ ఆర్‌డి యాప్ పనిచేస్తున్నట్టు పలువురు ఫిర్యాదు చేశారు. ఫేస్ యాప్‌గా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను పేర్కొన్నప్పటికి ఐరిస్ ఆధారంగా ఇవి పనిచేస్తున్నట్టు ప్లే స్టోర్ రివ్యూల ఆధారంగా తెలుస్తోంది.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిగ్ ట్విస్ట్.. భార్యాభర్తలు పోటీ.. చివరికి..



అమరావతి :విజయనగరం జిల్లాలో 2021 డిసెంబర్లో స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. అప్పుడు వైసీపీకి పూర్తి స్థాయి మెజారిటీ ఉండటంతో తమ అభ్యర్థిగా ఇందుకూరి రఘురాజును బరిలోకి దించింది.అయితే అప్పటి ప్రతిపక్ష టీడీపీకి కావాల్సిన ఓట్లు లేకపోవడంతో ఎన్నిక నుండి తప్పుకుంది. దీంతో వైసీపీ అభ్యర్థి ఇందుకూరి రఘురాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ తరువాత కొన్నాళ్ళు బాగానే ఉన్న రఘురాజుకి, అప్పటి ఎస్ కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకు మధ్య విభేదాలు మొదలయ్యాయి. దీంతో 2024 ఎన్నికల్లో కడుబండి శ్రీనివాసరావుకు వైసీపీ నుండి టిక్కెట్ ఇవ్వొద్దని రఘురాజు వ్యతిరేకించాడు. అయితే రఘురాజు అభిప్రాయాన్ని పట్టించుకోని వైసీపీ అధిష్టానం కడుబండికి టిక్కెట్ కేటాయించింది. దీంతో మనస్తాపం చెందిన రఘురాజు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నాడు. ఈ క్రమంలోనే రఘురాజు భార్య ఇందుకూరి సుధారాణి టీడీపీలో జాయిన్ అయ్యి పార్టీలో యాక్టివ్ అయ్యారు. దీంతో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు, రఘురాజు పై చర్యలు తీసుకోవాలని మండలి చైర్మన్ మోషన్ రాజు కు మండలి విప్ పాలవలస విక్రాంత్ ఫిర్యాదు చేశారు.విప్ ఫిర్యాదుతో మండలి చైర్మన్ మోషన్ రాజు రఘురాజు పై జూన్ 2న అనర్హత వేటు వేశారు. దీంతో తనపై వేసిన అనర్హత వేటు చెల్లదని, తనకు న్యాయం చేయాలని హైకోర్టును ఆశ్రయించారు రఘురాజు.. అలా అప్పటి నుండి హైకోర్టులో రఘురాజు కేసు కోర్టులో నడుస్తుంది. అయితే ఆరు నెలల లోపు ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నిక నిర్వహించడం ఎన్నికల సంఘానికి తప్పని పరిస్థితి. దీంతో ఆరు నెలలు దగ్గర పడుతుండంతో ఈ నెల 4న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది ఎన్నికల సంఘం.. అలా ఎమ్మెల్సీ ఎన్నిక అనివార్యం అయ్యింది. అయితే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రెండు రోజులకే ఈ నెల 6న హైకోర్టు తుది విచారణ జరిపి రఘురాజుపై వేసిన అనర్హత వేటు చెల్లదని రఘురాజుకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎప్పుడు ఊహించని మలుపు చోటుచేసుకుంది. అయితే హైకోర్టు తీర్పు రఘురాజుకు అనుకూలంగా వచ్చినప్పటికీ ఆర్డర్ కాపీ రావటం మాత్రం కొంత ఆలస్యం అయింది. దీంతో ఎన్నికల సంఘానికి శాసనమండలి నుండి కానీ, హైకోర్టు నుండి కానీ ఎలాంటి ఆర్డర్ కాపీ రాకపోవడంతో ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతున్నాయి.అయితే తనకు అనుకూలంగా తీర్పు వచ్చింది, నేనే ఎమ్మెల్సీని కాబట్టి ఎమ్మెల్సీ ఎన్నికలు నిలిపివేయాలని ఎన్నికల సంఘానికి ఇందుకూరి రఘురాజు లేఖ కూడా రాశారు. అయితే తీర్పు కాపీ రాకపోవడంతో ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 11న నామినేషన్ల ఆఖరి తేదీ కావడంతో పదవ తేదీ వరకు వైసీపీ నుండి కేవలం ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలు అయ్యింది. 11వ తేదీన రెండో నామినేషన్ దాఖలు చేయకపోతే వైసిపి అభ్యర్థి శంబంగి వెంకట చిన్నప్పలనాయుడు ఏకగ్రీవంగా గెలిచినట్లుగా వెంటనే ఎన్నికల సంఘం ధృవీకరిస్తుంది. అలా కాకుండా రెండో అభ్యర్థి ఎవరైనా నామినేషన్ వేస్తే ఈ నెల 28 న ఎన్నికలు జరుగుతాయి. అలా ఎన్నికలు జరగడానికి సమయం దొరికితే అప్పటి వరకు న్యాయప్రక్రియ తనకు అనుకూలంగా జరగడానికి రఘురాజుకి కొంత సమయం దొరుకుతుంది. దీంతో ఎలాగైనా ఎన్నికల ప్రక్రియ కొనసాగించాలనే ఉద్దేశ్యంతో నామినేషన్ల ఆఖరి రోజు ఇందుకూరి రఘురాజు భార్య ఇందుకూరి సుధారాణి నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఎన్నిక అనివార్యం అయ్యింది. మరోవైపు రఘురాజు ఆర్డర్ కాపీ కూడా నేడో రేపు వచ్చే అవకాశం కనిపిస్తుంది. ఆర్డర్ కాపీ వచ్చిన తర్వాత ఆ ఆర్డర్ పై అసెంబ్లీ సెక్రటరీ నిర్ణయం తీసుకోనున్నారు. ఆర్డర్ కాపీ వచ్చిన జడ్జిమెంట్ ప్రకారం అసెంబ్లీ సెక్రటరీ ఎమ్మెల్సీ స్థానం ఖాళీ లేనట్లు ఎన్నికల సంఘానికి లేఖ రాసే అవకాశం ఉంది. అలా అసెంబ్లీ సెక్రటరీ పంపిన సమాచారం మేరకు ఎన్నిక ఏ క్షణంలోనైనా నిలిచిపోయే పరిస్థితులు ఉన్నాయి. ఏది ఏమైనా ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠకు తెరలేపాయి.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఏపీలో కొత్తగా ఆరు వరుసల జాతీయ రహదారి.. ఆ రూట్లోనే.. కేంద్రం గ్రీన్ సిగ్నల్

అమరావతి :ఆంధ్రప్రదేశ్కు కేంద్ర ప్రభుత్వం మరో శుభవార్త వినిపించింది. ఆంధ్రప్రదేశ్లోని పలు జాతీయ రహదారుల విస్తరణకు కేంద్రం పచ్చజెండా ఊపింది.అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేష్ ఈ విషయాన్ని వెల్లడించారు. రాజమహేంద్రవరం- అనకాపల్లి, రాయచోటి - కడప జాతీయ రహదారుల విస్తరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సీఎం రమేష్ వెల్లడించారు. ఈ రహదారుల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. 16వ నంబర్ జాతీయ రహదారిలో రాజమహేంద్రవరం నుంచి అనకాపల్లి వరకూ ఉన్న 4 వరుసల రహదారిని ఆరు వరుసలకు విస్తరించేందుకు కేంద్రం అంగీకరించినట్లు చెప్పారు.మరోవైపు16వ నంబర్ నేషనల్ హైవే పరిధిలోని అనకాపల్లి-అన్నవరం-దివాన్ చెరువు రూట్లో.. 741.255 కిలోమీటర్ల దగ్గర నుంచి 903 కిలోమీటర్ల వరకూ నాలుగు వరుసలుగా ఉన్న రోడ్డును ఆరు లేన్లకు విస్తరించనున్నారు. ఈ రహదారి పనుల విస్తరణ కోసం సమగ్ర ప్రాజెక్టు నివేదికను సంబంధిత కన్సల్టెంట్కు అందజేసినట్లు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ వెల్లడించారు. అలాగే 40వ నంబర్ జాతీయ రహదారిపై రాయచోటి - కడప మార్గంలో నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి ఆమోదం లభించినట్లు చెప్పారు. ఈ మార్గంలో టన్నెల్ కూడా నిర్మించనున్నట్లు సీఎం రమేష్ వెల్లడించారు. అయితే టన్నెల్ నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు అవసరమన్న ఎంపీ సీఎం రమేష్.. అటవీ శాఖ నుంచి అనుమతులు రాగానే ఈ పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు,మరోవైపు కేంద్రంలో పాటు ఆంధ్రప్రదేశ్లోనూ ఎన్డీఏ కూటమి సర్కారు కొలువుదీరటంతో.. రాష్ట్రంలో పలు ప్రాజెక్టులు వేగం పుంజుకుంటున్నాయి. రహదారి నిర్మాణాలకు సంబంధించి ఇప్పటికే పలుచోట్ల విస్తరణ పనులకు కేంద్రం ఆమోదం లభించింది. అలాగే అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు పనులకు కూడా కేంద్రం ఆమోదం లభించింది. ఇక రాష్ట్రవ్యాప్తంగా ఏడుచోట్ల నూతన విమానాశ్రయాల ఏర్పాటుకు కూడా ప్రణాళికలు రచిస్తున్నారు. దగదర్తి, కుప్పం, నాగార్జునసాగర్, తుని, ఒంగోలు, మూలపేటలలో ఎయిర్ పోర్టులు ఏర్పాటు చేసేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలను కూడా పరిశీలిస్తున్నారు. ఆ రకంగా రెండుచోట్ల ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో మౌలిక వసతుల నిర్మాణ పనులు జోరందుకోనున్నాయి.

# మేడిగడ్డపై 738 పేజీల సంచలన నివేదిక

హైదరాబాద్ : మేడిగడ్డ బ్యారేజి కుంగిపోవడానికి గల పలు కీలక కారణాలపై దర్యాప్తు చేసిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది.ఈ నివేదికలో బ్యారేజి నిర్మాణంలో లోపాలు, ప్రాజెక్ట్ క్వాలిటీ టెస్టు పరీక్షలు చేయకుండానే బిల్లుల చెల్లింపులు చేసినట్లు, ఒప్పందం ప్రకారం పని పూర్తికాకుండానే పూర్తయినట్లు ధ్రువీకరణ పత్రాల జారీ చేసినట్లు, నిర్వహణలో లొసుగులు.. ఇలా అనేక వైఫల్యాలను ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో పొందుపరిచింది.

మొత్తం 738 పేజీలు...

కాగా మొత్తం 738 పేజీల ఉన్న నివేదికను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అందజేశారు విజిలెన్స్ అధికారులు. కాళేశ్వరం మాజీ ఇంజినీర్ ఇన్ చీఫ్(రామగుండం) వెంకటేశ్వర్లు, ప్రస్తుత చీఫ్ ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, గతంలో ఈఈగా, ఎస్ఈగా పనిచేసి ప్రస్తుతం మహబూబ్నగర్ జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజినీర్గా ఉన్న రమణా రెడ్డి, మేడిగడ్డ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తిరుపతిరావు.. ఇలా మొత్తం 14 మంది ఈ ప్రాజెక్ట్ విషయంలో విచారణలో చెప్పిన కీలక అంశాలను నివేదికలో పేర్కొన్నారు.

# అమెరికన్ టోమాహాక్ మిస్సైళ్లకు పోటీ.. నావికాదళానికి స్వదేశీ మిస్సైల్స్!



న్యూఢిల్లీ : భారత రక్షణ రంగం అన్ని విభాగాల్లోనూ బలోపేతమవు తోంది. ఓవైపు రష్యా సహకారంతో అధునాతన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను ఏర్పర్చుకుంటూ.. మరోవైపు నావికాదళంలోనూ సుదూర లక్ష్యాలను ఛేధించగల క్షిపణులను సమకూర్చుకుంటోంది.తాజాగా ఇండియన్ నేవీకి 200 లాంగ్ రేంజ్ అటాక్ క్రూయిజ్ మిస్సైళ్ళు అందనున్నాయి.డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన లాంగ్ రేంజ్ ల్యాండ్ అటాక్ క్రూయిస్ మిస్సైల్ ను చాందీపూర్లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుండి పరీక్షించగా 1,000 కి.మీ కంటే ఎక్కువ దూరంలో ఉన్న లక్ష్యాన్ని గురితప్పకుండా చేరుకుని ధ్వంసం చేసింది. దీన్ని ఒక మొబైల్ ఆర్టికల్ లాంచర్ నుంచి ప్రయోగించి పరీక్షించారు. ఈ పరీక్షలు విజయవంతం కావడంతో సుమారు 200 లాంగ్ రేంజ్ క్రూయిజ్ మిస్సైళ్లను నావికా దళానికి అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇదిలా ఉంటే డిఆర్డిఓ క్షిపణుల పనితీరును మరింత మెరుగుపరచడానికి సుమారు 20 అదనపు పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది.ఈ లాంగ్ రేంజ్ అటాక్ క్రూయిజ్ మిస్సైళ్లను యాక్సెప్టెన్స్ ఆఫ్ రిక్వైర్మెంట్స్ కింద రక్షణ విభాగం సమకూర్చుకుంటోంది. సాధారణంగా మిలటరీ, ఎయిర్ఫోర్స్, నేవీలలో ఎవరికి ఏ రకమైన ఆయుధాన్ని సమకూర్చాలన్నా "డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్" అన్ని విధాలుగా పరిశీలించి, ఆమోదించాల్సి ఉంటుంది. అయితే ఒక్కోసారి అత్యవసర పరిస్థితుల్లో మిషన్ మోడ్ విధానంలో ఆమోదిస్తూ ఉంటారు. ప్రస్తుతం లాంగ్ రేంజ్ క్రూయిజ్ మిస్సైళ్ల విషయంలోనూ డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ మిషన్ మోడ్ విధానంలో ఆమోదించింది. తద్వారా వాటి వ్యూహాత్మక ప్రాముఖ్యత ఏంటన్నది అర్థమవుతోంది. ఈ క్షిపణులు భారత సాయుధ బలగాలకు, ప్రత్యేకించి నౌకాదళానికి అదనపు సామర్థ్యాన్ని అందజేయనున్నాయి.లాంగ్ రేంజ్ ల్యాండ్ అటాక్ క్రూయిస్ మిస్సైల్ పనితీరును పరీక్షించే క్రమంలో క్షిపణికి నిర్దేశించిన మార్గంలో పర్యవేక్షించడానికి ఐటిఆర్ ద్వారా రాడార్, ఎలక్ట్రో-ఆప్టికల్ ట్రాకింగ్ సిస్టమ్తో పాటు టెలిమెట్రీ వంటి అనేక శ్రేణి సెన్సార్లను అమర్చారు. నిర్దేశించిన లక్ష్యాన్ని నిర్దేశించిన మార్గంలో ప్రయాణించి చేరుకుంది. ఈ క్షిపణికి సంబంధించిన అదనపు పరీక్షలను నిర్ణీత గడువులోగా డిఆర్డిఓ పూర్తి చేయాల్సి ఉంది. ఆ తర్వాత దాదాపు రూ. 5,000 కోట్ల విలువైన 200 లాంగ్ రేంజ్ ల్యాండ్ అటాక్ క్రూయిజ్ మిస్సైళ్ల ఆర్డర్ వస్తుందని రక్షణశాఖ వర్గాలు చెబుతున్నాయి.

అమెరికా టోమాహాక్ క్రూయిజ్ మిస్సైళ్లతో పోటీ?

క్షిపణులను తయారు చేసే క్రమంలో ఇప్పటికే ఈ రంగంలో మన కంటే ముందున్న దేశాల్లోని ఆయుధాలతో పోల్చుకోవడం సహజం. ప్రస్తుతం డీఆర్డీవో రూపొందించిన లాంగ్ రేంజ్ క్రూయిజ్ మిస్సైళ్లను అమెరికాకు చెందిన టోమాహాక్ క్రూయిజ్ మిస్సైళ్లతో పోల్చుతున్నారు. టోమాహాక్ క్రూయిజ్ మిస్సైల్ భూమ్మీద నుంచి మాత్రమే కాదు, సముద్రంలోని యుద్ధ నౌకలు, సముద్రగర్భంలో ప్రయాణించే జలాంతర్గాముల నుంచి కూడా ప్రయోగించగల ఖచ్చితమైన ఆయుధం. దాని ప్రత్యేకతలు పరిశీలిస్తేఞా

ఆయుధం ప్రత్యేకతలు

-ఈ క్షిపణి 2,400 కిలోమీటర్ల (సుమారు 1,500 మైళ్లు) దూరం వెళ్లగలదు.

-దీని వేగం గంటకు 885 కిలోమీటర్లు (550 మైళ్లు).

- దీని ఖచ్చితత్వం దాదాపు 5 మీటర్లు (16 అడుగులు).

-ఈ క్షిపణి తక్కువ ఎత్తులో పనిచేస్తుంది, తద్వారా రాడార్ సహా వాయు రక్షణ వ్యవస్థలు దానిని గుర్తించలేవు.

- ఇది గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ తో అమర్చబడి ఉంటుంది. ఈ కారణంగా ప్రయోగించిన తర్వాత కూడా లక్ష్యాన్ని మార్చవచ్చు.

-ఈ క్షిపణి సంప్రదాయ పేలుడు పదార్థాలతో పాటు న్యూక్లియర్ (అణ్వాయుధాలు) పేలోడ్ను మోసుకెళ్లగలదు.

-ఈ క్షిపణి యుద్ధ విమానాలు, స్థావరాలు, పెట్రోలియం నిల్వలు, ఆయుధ భాండాగారాలు వంటి లక్ష్యాలను ధ్వంసం చేయగలదు.

-డిఆర్డిఓ క్రూయిజ్ క్షిపణి ప్రత్యేకతలు

- ఎటాక్ మిస్సైల్: 1,000 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉన్న తన లక్ష్యాన్ని రెప్పపాటులో ధ్వంసం చేయగలదు.

-ఈ క్షిపణి వెయ్యి కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో కదులుతున్న యుద్ధనౌకలు, విమానాలు, డ్రోన్లను కూల్చివేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

- సూపర్సోనిక్ వేగం: ఈ క్షిపణి ధ్వని వేగం కంటే ఎక్కువ (గంటకు 1,235 కి.మీ కంటే ఎక్కువ) వేగంతో ప్రయాణిస్తుంది. ఈ కారణంగా ఇది శత్రు రక్షణ వ్యవస్థలను తప్పించుకోగలదు.

- లాంగ్ రేంజ్ కేపబిలిటీ: సుదూర లక్ష్యాలను ఛేధించగలదు.

-అధునాతన గైడెన్స్ సిస్టమ్: ఇది ఒక అధునాతన మార్గదర్శక వ్యవస్థను కలిగి ఉంది. ఖచ్చితత్వంతో లక్ష్యాన్ని సాధించడంలో ఆ వ్యవస్థ సహాయపడుతుంది.మరికొన్ని పరీక్షల్ని కూడా విజయవంతంగా పూర్తిచేసుకుంటే.. భారతదేశం సుదూర లక్ష్యాలను ఛేధించగలిగే లాంగ్ రేంజ్ క్రూయిజ్ మిస్సైళ్ల కోసం విదేశాలపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. అంతేకాదు, భారత అవసరాలు తీరిన తర్వాత మిత్రదేశాల కుఎగుమతి చేసే అవకాశం కూడా ఉంటుంది.

# ఏపీలో మరో ఆధ్యాత్మిక కేంద్రం.. రూ.300 కోట్లతో భారీ ఏర్పాట్లు



అమరావతి : కోనసీమ జిల్లా గుడిమెల్లంక గ్రామానికి రానున్న ఆధ్యాత్మిక శోభ ఆంధ్ర రాష్ట్రంలో ఆధ్యాత్మిక కేంద్రంగా గుడిమెల్లంక గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశగా పీఠాధిపతులు అడుగులు వేస్తున్నారు.300 కోట్ల రూపాయలతో శ్రీ ఉమా లక్ష్మనేశ్వర స్వామి ఆలయం, శ్రీ విద్యా భారతి శంకరమఠం, గోశాల, గజశాల, అశ్వశాల, వాహనశాల, పాఠశాల, అత్యంత పురాతనమైన గ్రంథాలయంనకు శంకుస్థాపనకు అంకురార్పణ చేయనున్నారు. శంకుస్థాపన కార్యక్రమానికి శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యా భారతీ తీర్థ మహాస్వామి, శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి మహాస్వామి వార్లు ఈ నెల 25 న గుడిమెల్లం గ్రామానికి విచ్చేయు చున్నారు.ఈ నెల 24,25,26 మూడు రోజులు గుడిమెల్లంకలోని బస చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఆశీర్వాదాలు అందించను న్నారు..గుడిమెల్లంకలోని శ్రీ విద్యా భారతి శంకర మఠం చరిత్ర చూస్తే 800 ఏండ్ల చరిత్ర కలిగిన మంగళంపల్లి వారి వీధిలో ఉన్న శ్రీ విద్యా భారతి శంకరమఠం. వీరు పెద్దలు రచించిన గ్రంధాలు శృంగేరి పీఠంలో భద్రపరచడం విశేషంశ్రీ ఉమా లక్ష్మనేశ్వర స్వామి వారి దేవాలయం చరిత్ర కూడా ఉంది.శ్రీరాముడు అరణ్యవాసం చేస్తున్న సమ యంలో సీతా సమేతంగా రామలక్ష్మణులు గుడిమెల్లంక గ్రామంలో బస చేసి ఉన్నప్పుడు శ్రీరామునికి శివ పూజకు వేళ కావడంతో అప్పటి కప్పుడు లక్ష్మణుడు శివలింగాన్ని ఏర్పాటు చేసిన ప్రదేశం నేడు శ్రీ ఉమా లక్ష్మనేశ్వర స్వామి దేవాల యంగా కొలుస్తున్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మల్కిపురం మండలం గుడిమెల్లంక గ్రామంలో రానున్న రోజుల్లో మరొక ఆధ్యాత్మిక కేంద్రం కాబోతున్న నేపథ్యంలో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. .. శృంగేరి పీఠాధిపతులు ఆర్థిక సహకారంతో శిథిలావస్థలో ఉన్న శ్రీ లక్ష్మనేశ్వర స్వామి ఆలయం, విద్యా భారతి శంకర మఠం, గోశాల, గజశాల, అశ్వశాల, వాహన శాల, చతుర్వేద పాఠశా ల, అత్యంత పురా తనమైన గ్రంథాలయం శంకుస్థాపనకు శృం గేరి పీఠాధిపతులు మూడు రోజులు పాటు ఇక్కడే బస చేసి సమర్పణ, పాత పూజలు, జగద్గురువులచే భక్తులకు మ ంత్రక్షతలు, ప్రసాద్ వితరణ జరుగును. ఈ కార్యక్రమానికి పలు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొననున్నారు దీంతో మలికిపురం మండలం శంకరగుప్తం గ్రామం ఆధ్యాత్మిక శోభన సంతరి ంచుకోనుంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా ఏర్పా టు చేస్తున్నారు శ్రీ విద్యా భారతి శంకరమఠం పండితులు .

# తల్లికి వైద్యం చేయడం లేదని డాక్టర్ను కత్తితో కసితీరా పొడిచి పొడిచి చంపిన పేషెంట్ కుమారుడు



న్యూఢిల్లీ : చెన్నై ప్రభుత్వాసుపత్రిలో దారుణం చోటు చేసుకుంది. విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ వైద్యుడిపై కత్తితో దాడి చేసిన ఘటనలో ఓ వ్యక్తిని అరెస్ట్ చేశారు.చెన్నై పెరుంగళత్తూరుకు చెందిన విఘ్నేష్ అనే వ్యక్తి తన తల్లికి సరైన వైద్యం అందించలేదనే కారణంతో ఈ దాడికి పాల్పడినట్లు సమాచారం. ప్రభుత్వ వైద్యుడిపై ఓ వ్యక్తి కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు. ఈ ఘటన చెన్నైలోని కలైంజర్ సెంటినరీ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. డాక్టర్ను కత్తితో పొడిచిన నిందితుడు కత్తిని పక్కకు విసిరి బయటకు వెళ్లబోయాడు. అయితే రోగులు, ఆసుపత్రి సిబ్బంది గట్టిగా కేకలు వేయడంతో సెక్యూరిటీ వారు వచ్చి పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పెరుంగళత్తూరుకు చెందిన విఘ్నేశ్వరన్ క్యాన్సర్తో బాధపడుతున్న తన తల్లిని చెన్నైలోని కలైంజర్ సెంటినరీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్చారు. ఆరు నెలల పాటు బాలాజీ జగన్నాథన్ అనే వైద్యుడు ఆమెకు చికిత్స అందించాడు. అయితే ఆమె ఆరోగ్యం ఏమాత్రం మెరుగుపడలేదు. దీంతో సహనం కోల్పోయి డాక్టర్పై కత్తితో దాడి చేశాడు. డాక్టర్ మెడ, చెవి, నుదురు, వీపు, పొట్టపై తీవ్ర గాయాలయ్యాయి. బాలాజీ ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని ఆరోగ్య మంత్రి సుబ్రమణియన్ తెలిపారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో ఏం జరిగింది?**

ఆర్టిస్ట్ సెంచరీ సూపర్ స్పెషాలిటీ గవర్నమెంట్ హాస్పిటల్ చెన్నైలోని గిండీలో పనిచేస్తుంది. ఈరోజు (బుధవారం, నవంబర్ 13) ఉదయం రోగులు ఎప్పటిలాగే చికిత్స కోసం వచ్చారు. డాక్టర్ బాలాజీ జగన్నాథ్ ఆసుపత్రిలోని క్యాన్సర్ వార్డులో ఉన్నారు. ఆయన ఈ విభాగానికి అధిపతి. ఉదయం 10.30 గంటల ప్రాంతంలో పెరుంగళత్తూరుకు చెందిన విఘ్నేష్ తన గదిలో డాక్టర్ బాలాజీని కలిశాడు. విఘ్నేష్ తన వెంట తెచ్చుకున్న వంటగదిలో ఉపయోగించే కత్తితో డాక్టర్ మెడపై పొడిచాడు. డాక్టర్ కేకలు విన్న విఘ్నేష్ సహచరులు పరారయ్యారు. డాక్టర్ అసిస్టెంట్ లోపలికి వెళ్ళాడు. విఘ్నేష్ మెట్లు దిగుతున్నాడు. విషయం తెలుసుకున్న ఆసుపత్రి సిబ్బంది విఘ్నేష్ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

**ఆసుపత్రి డైరెక్టర్ ఏమన్నారు?**

ఈ విషయంపై కిండి కళ్యాణనార్ సెంటినరీ హాస్పిటల్ డైరెక్టర్ పార్థసారథి మీడియాతో మాట్లాడుతూ.. శరీరంలో కణితి వంటి ట్యూమర్లు రావడంతో ఆ వ్యక్తి తన తల్లిని ట్రీట్మెంట్ కోసం తీసుకొచ్చారని.. అందుకు సంబంధించిన చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. దాడి ఘటన గురించి డాక్టర్ పార్థసారథి వివరిస్తూ.. "అతను బాగానే వచ్చాడు. డాక్టర్తో అరగంట సేపు మాట్లాడాడు. అంతకు ముందు తన తల్లిని డిశ్చార్జ్ చేసి, చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లాడు" అని చెప్పారు.

**విఘ్నేష్ ఎందుకు దాడి చేశాడు?**

ఘటనా స్థలాన్ని పరిశీలించిన ప్రజాసంక్షేమ శాఖ మంత్రి ఎం.సుబ్రమణ్యం మాట్లాడుతూ.. తన తల్లికి సరైన వైద్యం అందించలేదని వైద్యుడిపై విఘ్నేష్ అనే వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. తొలుత ఈ ఘటనలో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన కొంతమంది ప్రమేయం ఉన్నట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. మంత్రి ఎం. సుబ్రమణియన్ దీనిని ఖండించారు. దాడికి పాల్పడిన వ్యక్తి తమిళనాడుకు చెందినవాడు. పెరుంగళత్తూరుకు చెందిన విఘ్నేష్ తల్లి క్యాన్సర్తో బాధపడు తోందని, ఆమెకు కిండీ మల్టీపర్పస్ ఆస్పత్రిలో అధునాతన చికిత్స అందిస్తున్నామని మంత్రి ఎం.సుబ్రమణ్యం తెలిపారు.

**చెన్నై ప్రభుత్వ వైద్యుడిపై దాడి**

అలాగే ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించిన చికిత్సకు సంబంధించి ప్రైవేట్ ఆస్పత్రిలో ఇచ్చిన సమాచారం మేరకు డాక్టర్ బాలాజీపై దాడికి పాల్పడ్డారని మంత్రి ఎం.సుబ్రమణ్యం తెలిపారు. అలాగే, ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో ఉన్న డాక్టర్ పరిస్థితి నిలకడగా ఉందని మంత్రి ఎం. సుబ్రమణియన్ కూడా తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ వైద్యుడిపై దాడిని ఖండిస్తూ సమ్మె చేయనున్నట్టు ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రకటించింది. ఆయనతో సంభాషించారు.

**'ఆసుపత్రిలో సరైన భద్రత లేదు'**

ఆసుపత్రికి తగిన భద్రతా సౌకర్యాలు లేవని ఆసుపత్రిలోని మహిళా నర్సు తెలిపారు. ఆసుపత్రి ప్రారంభించి ఏడాదిన్నర కావస్తుంది. రోగుల సంఖ్య పెరుగుతోందని అంటున్నారు. అయినా ఆసుపత్రిలో భద్రతా సౌకర్యాలు తదనుగుణంగా మెరుగుపరచబ డలేదు. చాలా రోజులుగా రిక్వెస్ట్ చేస్తున్నామని తెలిపారు. ఈ ఆసుపత్రిలో పనిచేయడం ఒత్తిడికి గురిచేస్తోందని చెప్పింది.

**ప్రభుత్వ వైద్యుల సమ్మె**

తమిళనాడు ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.సెంథిల్ మాట్లాడుతూ.. ఈరోజు చెన్నైలోని స్టాన్లీ ప్రభుత్వాసుపత్రిలో ఓ రోగి వైద్యుడిపై దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనలను ఖండిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులకు తగిన భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ మధ్యాహ్నం నుంచి ప్రభుత్వ వైద్యులు నిరవధిక సమ్మెకు దిగినట్లు తెలిపారు. అత్యవసర చికిత్స అవసరమైన రోగులకు మాత్రమే చికిత్స అందిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రుల్లో సమ్మె నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్యుల భద్రతకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పోలీసు ఔట్పోస్టుల్లో కాపలాదారుల సంఖ్యను పెంచాలి.చెన్నైలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్యుడిపై జరిగిన దాడిని శాసనసభ ప్రతిపక్ష నేత, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి ఖండించారు. తన ఎక్స్ పేజీలో.. "ప్రభుత్వ వైద్యశాలలో ప్రభుత్వ వైద్యుడికి కూడా రక్షణ లేదంటే ఈ పాలనలో శాంతిభద్రతలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. గాయపడిన వైద్యుడు బాలాజీకి తగు వైద్యం అందించాలని, అతనిపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# The student used to go to school in a luxury car, kept a note-counting machine with him, the police were stunned to know the reason behind his riches



In Nasirabad, Ajmer, 11th-class student Kashif Mirza cheated two women of 42 lakhs in 3 months. According to the police, the accused student Kashif used to tell people about investment schemes on social media platforms.He used to cheat by luring people with high returns in a short time. During police interrogation, the accused made a shocking revelation that he used to go to school in a luxury car. The teachers also complained about this to the student's father. During interrogation, it was revealed that Kashif has cheated 80 lakhs so far. He has spent 20 lakh rupees on luxury life. The most shocking thing is that the police recovered a note-counting machine, 1 luxury car, and a laptop from the accused. Ajmer Cyber ????Police Station Police took him on a two-day remand on Monday. Let's know the whole case in sequence:Sub Inspector Manish Charan said that on March 21, 2024, the victims of fraud, Usha Rathore and Mala Patharia, had registered a case against the accused Kashif Mirza in the city police station of Nasirabad. Kashif had opened accounts in 5 banks. Investigation revealed that the accused had formed a company named Lakshmi Investment in October 2023 along with his two friends. The scheme was started with Rs 4000. The accused used to lure people to double their money in 28 days. To win the trust of the people, they used to give double the money initially. The distant relatives of the accused have also become victims of fraud.According to the police, Kashif has spent Rs 20 lakh so far in living a luxurious life. The accused used to wear branded clothes and spend nights in luxury hotels of Ajmer-Pushkar. Kashif used to search for victims of fraud through social media.Meanwhile, Kashif's father Parvez Mirza says that he only knew that Kashif makes reels on social media. He accused them of framing his son. Parvez Mirza did admit that some time ago he came to know about Kashif's luxury car from school. It was also revealed that these people used to hide the car somewhere. Truck-trailer body maker Parvez said that my son is being made a pawn.During interrogation, accused Kashif also revealed the investment scheme. He said that initially an investment of Rs 3,999 was made for 4 weeks. A scheme of Rs 6,199 was run with a maturity amount of Rs 2,200 profit. People were duped by luring people with schemes like Rs 9,999 becoming Rs 15,499 in 6 weeks, Rs 19,999 becoming Rs 29,999 in 8 weeks, Rs 99,999 becoming Rs 1,39,999 in 13 weeks and Rs 1,99,999 becoming Rs 2,79,999 in 16 weeks.

# India's Longest Vande Bharat Covers 994 Kms In 11 Hours



With the festivals like Diwali and Chhath Puja, India Railways has launched its longest Vande Bharat Express, which is designed to enhance the nation's expanding high-speed train network.Vande Bharat Express: New Patna-Delhi Route Offers Swift Travel for HolidaymakersThis new route connects the capital of Bihar, Patna, with country's capital, Delhi. This shall be pivotal transport link for holidaymakers.Making stops at key locations including Arrah, Buxar, DDU, Prayagraj, and Kanpur, Railways has confirmed that the special train shall run on trial basis. Covering an impressive of approximately 994 kilometres, this Vande Bharat Express will offer passengers a swift and luxurious travel experience, completing the journey from New Delhi to Patna in just 11 hours and 35 minutes.For comparison, the Dibrugarh Rajdhani Express takes 11 hours and 55 minutes, while the New Delhi-Rajendra Nagar Tejas Rajdhani completes the route in 11 hours and 30 minutes.It is at a crucial time that the Vande Bharat Express was introduced, coinciding with a significant increase in travellers returning home for Diwali and Chhath Puja.There is typically a surge in demand for train tickets as well as flight tickets particularly from Delhi, which has a large Bihari population. This new train service aims to play its part in taking some travel pressures off by adding capacity and providing a faster alternative.Vande Bharat Express Schedule: Delhi-Patna Service with Exclusive Chair Car SeatingIt would be on Wednesdays, Fridays, and Sundays that the Vande Bharat Express will run. The return journey from Patna to New Delhi will take place on Mondays, Thursdays, and Saturdays.The train departs Delhi at 8:25 AM, reaching Patna by 8:00 PM, and leaves Patna at 7:30 AM, arriving in Delhi at 7:00 PM.With no sleeper class available, this service shall come with exclusive offer chair car seating. Ticket prices are set at ?2,575 for an AC chair car and ?4,655 for an executive chair car.The operations have been commenced on October 30, with subsequent trips on November 1, 3, and 6. The return service from Patna to Delhi will be available on November 2, 4, and 7.As far as the running schedule is concerned, then the train departs New Delhi around 8:25 AM, stopping at Kanpur, Prayagraj, and Buxar before reaching Arrah Junction at 7:10 PM and concluding its journey in Patna by 8:00 PM. On its return, it will depart Patna at 7:30 AM, arriving at Arrah Junction at 8:07 AM, and reaching Delhi by 7:00 PM.

# Uddhav Thackeray's Support For Abu Azmi Stirs Controversy Ahead Of Maharashtra Assembly Election 2024



The recent support from Uddhav Thackeray and his faction of Shiv Sena for Abu Azmi, the Mankhurd-Shivajinagar MLA and Maharashtra state president of the Samajwadi Party, has stirred substantial unrest among the Marathi populace and the Shiv Sainiks alike.Azmi, now contesting the Maharashtra Assembly Election 2024 for the fourth time, has the backing of Mahavikas Aghadi, marking a significant shift in political alliances. This development comes against the backdrop of a longstanding rivalry between the Shiv Sena and the Samajwadi Party, further complicated by past contentious remarks made by Azmi about Hindus and Marathi people.Historically, the relationship between Azmi and the Shiv Sena has been fraught with tension, particularly in Mankhurd where local Shiv Sainiks have opposed him for over two decades. Despite these challenges, the changing political landscape has seen Thackeray's Shiv Sena now openly endorsing Azmi. A recent visit by Azmi to Shiv Sena's branch in PMGP Colony of Mankhurd was met with a warm reception, a move that has notably angered many Shiv Sainiks across Maharashtra.This decision has not only caused a rift within the Shiv Sena but has also reignited past controversies surrounding Azmi's critical comments about Balasaheb Thackeray and his derogatory statements towards Marathi people. These remarks had previously led to public condemnation from Balasaheb himself, who was known for his passionate advocacy for Hinduism and Marathi interests. The opposition has seized upon this moment to highlight the perceived betrayal of Balasaheb's legacy, accusing Uddhav Thackeray of aligning with someone whom Balasaheb would not have supported.Amid these tensions, accusations have flown from both Chief Minister Eknath Shinde and Deputy Chief Minister Devendra Fadnavis, labeling Thackeray as destitute and helpless. This political maneuvering by Thackeray, however, is seen as a desperate attempt to consolidate support within the Mahavikas Aghadi, despite the evident disapproval from his base. The endorsement of Azmi, a figure controversial for his past comments and opposition to Shiv Sena's core ideals, underscores the shifting allegiances within Maharashtra's political scene.The fallout from Thackeray's decision to support Azmi extends beyond internal party dynamics, potentially impacting the Shiv Sena's standing in the upcoming assembly elections. The sentiment among the Marathi people, as voiced by critics and opposition figures, suggests a significant backlash against Thackeray's Shiv Sena, highlighting the complexities of coalition politics and the challenges of balancing ideological purity with political pragmatism.In conclusion, Uddhav Thackeray's strategic decision to endorse Abu Azmi has sparked a wave of controversy and dissent, not only within the Shiv Sena but across the broader Marathi community. This political alliance, seen by many as a departure from the Shiv Sena's traditional stance, reflects the evolving landscape of Maharashtra politics, where old rivalries are set aside in the pursuit of new alliances. Whether this move will prove to be a masterstroke or a miscalculation remains to be seen, as the Shiv Sena navigates the turbulent waters of coalition politics in the lead-up to the Maharashtra Assembly Election 2024.

# Amid Lowest-Ever Voter Turnout Report, Congress Confident Of Priyanka Gandhi's Victory



The Wayanad Lok Sabha constituency, where a by-election was held on Wednesday, recorded its lowest voter turnout since its creation in 2009, at 64.72 per cent, according to The Indian Express.Congress leader Priyanka Gandhi Vadra stood for election in Wayanad for the first time, following the by-election triggered by Rahul Gandhi's decision to vacate the seat to retain Rae Bareli in Uttar Pradesh.Meanwhile, the Chelakkara assembly seat in Thrissur also held by-elections, showing a higher turnout of 72.54 per cent compared to Wayanad.Priyanka Gandhi is contesting against veteran CPI candidate Sathyan Mokeri and the BJP's Navya Haridas. The turnout drop followed a Congress campaign that aimed for a "majority of 5 lakh votes" for Priyanka Gandhi.The Congress-led UDF brushed aside concerns about the turnout affecting Priyanka Gandhi's expected margin, as reported by PTI.Leader of opposition VD Satheesan attributed the lower turnout to voter disinterest in CPI(M)-dominated areas.AICC general secretaries KC Venugopal and Deepa Dasmuni supported Priyanka Gandhi's campaign through corner meetings in Wayanad, while local MLAs were mobilised, according to The Indian Express.Kerala Pradesh Congress Committee officials aided with campaigning at the panchayat level. Senior Congress figures, including party president Mallikarjun Kharge, opposition leader Rahul Gandhi, and Karnataka deputy chief minister DK Shivakumar, also joined Priyanka Gandhi Vadra's campaign.This election followed a recent landslide in Wayanad that claimed 231 lives and left 47 missing. Special polling booths were set up in Meppadi for survivors from affected villages, including Mundakkai, Chooralmala, and Attamala.

# Jaishankar's razor-sharp reply silences Australian journalist over 'angst' on Indo-Russia ties



In a recent interview with an Australian news channel, External Affairs Minister S Jaishankar addressed India's stance on its relationship with Russia.Responding to whether India recognizes the "angst" this relationship causes Australia, Jaishankar told to Sky News Australia's Sharri Markson: "I don't think we have given cause for any angst. In today's world, countries don't have exclusive relationships."The minister then drew a Pakistan parallel: "If I were to use that logic, I would say so many countries have relationship with Pakistan. Look at the angst it should cause me."The minister went on to explain that India's close ties with Russia are actually beneficial for the international community. "Our relationship with Russia allows us to be an intermediary with the ability to communicate with both Russia and Ukraine, and to seek some common ground. I believe the world, including Australia, needs a country like that to help bring this conflict back to the negotiation table."Australia, which supports Ukraine and has supplied weapons to Kyiv, has stood firmly against Russia since the conflict began in 2022. At the time, former Australian Prime Minister Scott Morrison had urged the world to treat Russia as a "pariah state."When Western nations imposed sanctions on Russia, India chose to continue purchasing Russian oil to meet its energy needs, a decision that drew criticism.Jaishankar, dismissed the West's concerns, urging Europe to "grow out of the mindset that Europe's problems are the world's problems, but the world's problems are not Europe's problems." He emphasized India's right to prioritize its energy security and, at a later event, noted that Russia has never acted against India's interests.peaking to Sky News, Jaishankar highlighted the importance of India-Australia relations and said, "The relationship with Australia has so much value because today we have that trust, we have that sensitivity, we are developing that experience of working together.""So there are a lot of things, you know, I'd be comfortable getting out of Australia or doing with Australia, which I may not be with some other countries," he said.

## 100 Vehicles Torched, 60 Arrested After 1.5 Hours of Rampage; Naresh Meena on the Run



Violence erupted in Samrawata village, Tonk district, on Wednesday, when rioters went on a rampage for about an hour and a half, causing extensive damage.The mob vandalized homes, set vehicles on fire, and clashed with police, leaving 12 officers injured. Police have detained 60 individuals in connection with the violence, and Naresh Meena, an independent candidate for the Deoli-Uniyara assembly seat, remains at large.

What Triggered the Violence?

The violence occurred amid the assembly elections on November 13, where Naresh Meena, a former Congress leader, was contesting as an independent. Samrawata villagers had announced a boycott of the vote, and when SDM Amit Chaudhary arrived to speak to them, Meena allegedly slapped him, siding with the protesters. This led to his detention by the police.Later that night, Meena's supporters began protesting, alleging election fraud and claiming that the EVM machines were faulty. The unrest escalated rapidly as the mob turned violent, and in response, police used tear gas and fired warning shots.

Destruction in the Village

For over 90 minutes, rioters wreaked havoc in Samrawata, setting over 100 vehicles, including motorcycles and cars, on fire. The wreckage of burned vehicles is still visible throughout the village. In addition to the destruction of vehicles, there were reports of homes being ransacked and valuables looted.The violence resulted in injuries to several villagers, and a police search is ongoing for Naresh Meena, who faces multiple charges, including assaulting an on-duty officer and evading arrest. Four cases have been registered against him at Nagar Kot Police Station.

Ongoing Tensions

The situation remains tense, with heavy police deployment in Samrawata and surrounding areas. Journalists covering the protest at the polling booth had to seek shelter inside the station as the violence broke out. The government has promised strict action against the instigators of the unrest, and authorities are working to restore calm in the area.The incident has left the village in a state of fear and uncertainty, and with the election results scheduled for November 23, the focus remains on resolving the aftermath of the violence.

## Who is Tulsi Gabbard, first US Hindu lawmaker named as Trump's spy chief?




US President-elect Donald Trump on Wednesday picked former Democrat Tulsi Gabbard as the Director of National Intelligence (DNI). With this announcement, Tulsi Gabbard will be the first Hindu Congresswomen who will sit atop the US spy agencies and will act as Trump's intelligence advisor.On his social media platform, Truth Social, Trump said that Tulsi Gabbard is a "proud Republican" who can bring her "fearless spirit" into the intelligence community. "As a former candidate for the Democratic presidential nomination, she has broad support in both parties. She is now a proud Republican!" he added.Expressing gratitude for selecting her for the role, Gabbard on her official X handle said, "Thank you, Donald Trump, for the opportunity to serve as a member of your cabinet to defend the safety, security, and freedom of the American people. I look forward to getting to work."

**WHO IS TULSI GABBARD?**

Lacking any experience in intelligence, Tulsi Gabbard is a veteran who has served in the US military for over two decades. She broke her ties with the Democratic Party in 2022 andbacked Trump earlier this year,a move that has resonated with Trump supporters.Tulsi Gabbard, often mistaken for having Indian roots because of her first name, has no direct links with India. Her mother, converted to Hinduism, gave her children Hindu names, and Gabbard herself identifies as Hindu. She made history as the first Hindu member of the US Congress. Of American Samoan descent, Gabbard took her congressional oath with her hand on the Bhagavad Gita.

**TULSI GABBARD ON TERROR LIST**


In August this year, Gabbard, during an interview with Fox News, claimed that the Biden administration had put her under a "secret terror watchlist" on July 23. She further said that the Transportation Security Administration (TSA) has placed her on a Quiet Skies Program watchlist "without giving any explanation.""I was subjected to very in-depth screening when I travel. By in-depth, I mean 30 to 45 minutes of going through that screening every time I would go to the airport to fly," she said in the interview.On September 4, Tulsi Gabbard posted a video on her official X handle, explaining how she learnt of her placement on a watchlist.She claimed that on August 4, federal air marshal whistleblowers informed her she had been added to a "secret terror watchlist run by the TSA called Quiet Skies" on July 23.In 2020, Gabbard made an attempt to secure a Democratic presidential nomination against Kamala Harris, accusing the party of not standing against the wars. However, she dropped her name from the race and eventually left the party in 2022, saying that it was controlled by an "elitist cabal of warmongers" and "woke" ideologues.Afterswitching over to the Republican Party in 2022, Gabbard supported Trump for the presidency and helped him in preparations for the presidential debate against Kamala Harris.Gabbard has served in the Army National Guard for more than two decades, with deployments to Iraq and Kuwait. In 2005, she was awarded a Combat Medical Badge for her role in "combat operations under enemy hostile fire in support of Operation Iraqi Freedom III," according to the Hawaii National Guard.Unlike her predecessors, Gabbard has not held senior government roles, though she spent two years on the House Homeland Security Committee. The current director, Avril Haines, entered the role after years in top national security and intelligence positions, becoming the first woman to hold the office.

## Trump's Decision is Good News for India, Sleepless Nights for Pakistan




Newly elected U.S. President Donald Trump is currently appointing key officials to his administration. Trump has already announced most of the significant positions, which gives a clearer view of his administration's stance.Trump has appointed certain individuals to key roles that could increase problems for Pakistan. Notably, appointments have been made for the positions of National Security Advisor and Secretary of State. Pakistani political commentator Kamran Cheema has said that the new U.S. administration may create issues for their country.While discussing Trump's new administration, Cheema mentioned in a video, "Donald Trump has chosen Marco Rubio as Secretary of State. Marco is openly pro-India and anti-Pakistan. Marco doesn't limit himself to words; he has previously moved proposals opposing Pakistan and favoring India. This makes it clear that U.S. influence on India will increase in the future, while Pakistan's position will weaken."Cheema further stated that when Marco takes charge of the State Department, his policies will come into effect, which could create challenges for Pakistan. Under these circumstances, the future of foreign policy might be tough for Pakistan.Cheema added, "Marco isn't just opposed to Pakistan; he also takes a hard stance against China, Hamas, and Gaza, while offering unconditional support to Israel. This stance could increase Pakistan's difficulties. Not only Marco, but Trump's National Security Advisor Mike Waltz is also anti-Pakistan, which heightens Pakistan's concerns."Kamran Cheema also referenced the downfall of Imran Khan's government, where fingers were pointed at the U.S. as a contributing factor, which could strain future relations. Cheema stated, "Observing Trump's administration, it seems that turning to Arab states might be Pakistan's only remaining option."Expressing his concerns, Cheema concluded, "There is often a difference in leaders' statements when they are in and out of power. Therefore, it might be too early to predict the future of U.S.-Pakistan relations. Pakistan's leadership may feel pressure, but perhaps the government will manage to find some resolution."







# ముగ్గురు భారత క్రికెటర్లు.. తొలి ప్లేయర్లుగా రికార్డులు!




దక్షిణాఫ్రికాతో సెంచూరియన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో భారత్ 11 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో నాలుగు టీ20ల సిరీస్‌లో టీమ్ఇండియా 2-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.భారత బ్యాటర్ తిలక్ వర్మ తొలి సెంచరీని నమోదు చేయగా.. మరో ముగ్గురు ప్లేయర్లు కూడా 'తొలి' రికార్డు జాబితాలో చేరారు. ఇందులో ఒక్కటి చెత్త రికార్డు కాగా.. మరో రెండు అద్భుతమైన ఘనతలుగా పేర్కొనవచ్చు. జట్టుగా భారత్ ఈ సంవత్సరం అత్యధికంగా 8సార్లు 200ం స్కోర్లను నమోదు చేయడం విశేషం.

### వరుసగా డకౌట్‌లు

బంగ్లాదేశ్‌తో మూడో టీ20లో భారత బ్యాటర్ సంజూ శాంసన్ సెంచరీ చేసి దక్షిణాఫ్రికాకు వచ్చాడు. ఇక్కడికి వచ్చీరాగానే తొలి మ్యాచ్‌లోనే శతకం బాదాడు. దీంతో వరుసగా రెండు టీ20ల్లో సెంచరీలు సాధించిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. తీరా, తర్వాత రెండింట్లోనూ సున్నాకే పరిమితమైన సంజు ఓ చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకొన్నాడు. గెబేరాలో జరిగిన మ్యాచ్‌లో డకౌట్ అయిన సంజు.. సెంచూరియన్‌లోనూ '0'కే ఔటై నిరాశ పరిచాడు. దీంతో వరుసగా రెండు సెంచరీలు.. ఆ తర్వాత రెండు మ్యాచుల్లో డకౌట్ అయిన తొలి బ్యాటర్‌గా చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకొన్నాడు. అలాగే 2024లో ఐదుసార్లు డకౌట్ అయిన బ్యాటర్‌గానూ నిలిచాడు. జింబాబ్వే బ్యాటర్ రెగిస్ చకబ్వా (2022) కూడా ఒకే క్యాలెండర్ ఇయర్‌లో ఐదుసార్లు డకౌట్ అయ్యాడు.

### తొలి బంతికే సిక్స్‌తో..

ఐపీఎల్‌లో అదరగొట్టిన రమణ్‌దీప్ సింగ్‌కు దక్షిణాఫ్రికాతో మూడో టీ20లో అవకాశం వచ్చింది. ఫిఫ్త్ డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన రమణ్‌దీప్ మొదటి బంతినే సిక్స్‌గా మలిచాడు. ఇన్నింగ్స్ 18వ ఓవర్‌ను సిమోలేన్ వేశాడు. రింకు సింగ్ (8)ను ఐదో బంతికి ఔట్ చేసిన సిమోలేన్ అదే జోష్‌తో యార్కర్‌ను సంధించాడు. కానీ, రమణ్‌దీప్ సిక్స్‌గా స్టాండ్స్‌లోకి పంపించాడు. ఇలా అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేసి ఎదుర్కొన్న తొలి బంతినే సిక్స్‌గా మలిచిన రెండో భారత బ్యాటర్ రమణ్‌దీప్ సింగ్. అతడి కంటే ముందు ప్రస్తుత కెప్టెన్ సూర్య కుమార్‌యాదవ్ (2021లో) ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టాడు.

### అశ్విన్-బిష్ణోయ్‌ను అధిగమించిన వరుణ్

ద్వైపాక్షిక టీ20 సిరీసుల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా వరుణ్ చక్రవర్తి నిలిచాడు. సఫారీ జట్టుతో నాలుగు మ్యాచుల సిరీస్‌లో ఇప్పటికి మూడు మ్యాచ్‌లు ముగిశాయి. మొత్తం 10 వికెట్లను వరుణ్ పడగొట్టాడు. చివరి మ్యాచ్ జోహెన్నెస్ బర్గ్ వేదికగా శుక్రవారం జరగనుంది. వరుణ్ మూడు మ్యాచుల్లో 9.60 సగటుతో పది వికెట్లు తీశాడు. ఇందులో ఒక్కటి ఐదు వికెట్ల ప్రదర్శనా ఉంది. రవిచంద్రన్ అశ్విన్ (2016లో) శ్రీలంకతో జరిగిన మూడు టీ20ల సిరీస్‌లో 9 వికెట్లు తీశాడు. రవి బిష్ణోయ్ కూడా గతేడాది సరిగ్గా తొమ్మిది వికెట్లు తీసి అశ్విన్‌ను సమం చేశాడు. ఇప్పుడు వరుణ్ చక్రవర్తి ఈ రికార్డును తన పేరిట నమోదు చేశాడు.

# అడిగి మరీ వచ్చాడు.. దంచి కొట్టాడు: తిలక్‌పై సూర్య ప్రశంసలు

నాలుగు టీ20ల సిరీస్‌లో దక్షిణాఫ్రికాపై 2-1 ఆధిక్యంలోకి భారత్ దూసుకెళ్లింది. సెంచూరియన్ వేదికగా జరిగిన మూడో టీ20లో 11 పరుగుల తేడాతో సఫారీ జట్టును టీమ్ఇండియా ఓడించింది.తెలుగు కుర్రాడు తిలక్ వర్మ (107లి) సెంచరీతో కదం తొక్కాడు. అభిషేక్ శర్మ (50) హాఫ్ సెంచరీ సాధించాడు. సాధారణంగా వన్‌డౌన్‌లో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వస్తాడు. కానీ, ఈ మ్యాచ్‌లో మాత్రం తిలక్ వర్మ ముందుకొచ్చి శతకం సాధించాడు. ఈక్రమంలో తిలక్‌పై సూర్య ప్రశంసల వర్షం కురిపించాడు."చివరివరకూ ఉత్కంఠ రేపిన ఈ మ్యాచ్‌లో విజయం సాధించడం ఆనందంగా ఉంది. ఓడినా.. గెలిచినా మా బ్రాండ్ క్రికెట్ ఆడేందుకే ప్రయత్నిస్తామని ఇప్పటికే చాలాసార్లు చెప్పా. మా కుర్రాళ్లు కూడా నెట్స్‌లో తీవ్రంగా శ్రమించారు. దూకుడు, మ్యాచ్‌లో విజయం సాధించాలనే ఉద్దేశం ఉంటేనే ఇలాంటి ఫలితం వస్తుంది. బ్యాటర్లు, బౌలర్లు బాగా రాణించారు. మైదానంలోనూ ఆరేడు నిమిషాలు ముందే ఉన్నాం. అద్భుత సెంచరీ సాధించిన తిలక్ వర్మను ఎంత పొగిడినా తక్కువే. రెండో టీ20 జరిగిన తర్వాత గెబేరాలో తిలక్ నా రూమ్‌కు వచ్చాడు. మూడో మ్యాచ్‌లో వన్‌డౌన్‌లో బరిలోకి దిగుతానని చెప్పాడు. తప్పకుండా రాణిస్తాననే నమ్మకం ఉందని బలంగా అన్నాడు. అప్పుడు నన్ను అడిగి మరీ ఛాన్స్ తీసుకున్న తిలక్ ఇప్పుడు సెంచరీతో సత్తా చాటాడు. అతడితోపాటు కుటుంబసభ్యులూ ఆనందపడి ఉంటారు" అని సూర్య తెలిపాడు.




# సూపర్ స్టార్ వెయ్యి కోట్ల ప్రాజెక్ట్ డేట్ ఫిక్స్

తమిళ్ సూపర్ స్టార్ రజనీకాంత్ ఇటీవలే వేట్టయాన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. జ్ఞానవేల్ దర్శకత్వంలో రూపొందిన ఆ సినిమాకు యావరేజ్ టాక్ వచ్చినా బాక్సాఫీస్ వద్ద దాదాపుగా రూ.400 కోట్ల వసూళ్లు నమోదు అయ్యాయి. తెలుగు, హిందీ భాషల్లో మంచి వసూళ్లు నమోదు అయ్యి ఉంటే రికార్డ్‌లు బ్రేక్ అయ్యి ఉండేవి. వేట్టయాన్ తో బ్రేక్ చేయలేక పోయిన రికార్డ్‌లను కూలీ సినిమాతో రజనీకాంత్ బ్రేక్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. లోకేష్ కనగరాజ్ తన ప్రతి సినిమాతో తన రికార్డ్‌ను తానే బ్రేక్ చేస్తున్న కారణంగా కూలీ సినిమా సరికొత్త వసూళ్ల రికార్డ్‌లు క్రియేట్ చేసే అవకాశాలు ఉన్నాయి.లోకేష్ కనగరాజ్ సినిమాకు పాన్ ఇండియా స్థాయిలో ఫ్యాన్స్ ఉన్నారు. ఆయన దర్శకత్వంలో సినిమా అంటే మినిమం ఉంటుందని ఎదురు చూసే వారు చాలా మంది ఉన్నారు. కనుక పాన్ ఇండియా రేంజ్‌లో కూలీ సినిమాకు మంచి స్పందన దక్కే అవకాశాలు ఉన్నాయి. రజనీకాంత్ గత చిత్రాల ఫలితాలతో సంబంధం లేకుండా కూలీ సినిమాను భారీ మొత్తాలకు బయ్యర్లు కొనుగోలు చేసేందుకు రెడీ అవుతున్నారు. ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూస్తున్న 'కూలీ' సినిమాను వచ్చే ఏడాది సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.తమిళ మీడియా వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం 2025, మే 1న 'కూలీ' సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. వరుస సెలవులు కలిసి రావడంతో పాటు మేడే కానుకగా కూలీ వస్తే బాగుంటుంది అనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేశారట. అందుకే లోకేష్ కనగరాజ్ ఈ నిర్ణయం తీసుకుని ఉంటాడని సమాచారం అందుతోంది. లోకేష్ ప్రస్తుతం కూలీ సినిమా షూటింగ్‌ను ముగించే పనిలో ఉన్నాడు. రజనీకాంత్ ఆరోగ్యం సహకరించి ఉంటే ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసి వచ్చే ఏడాది సమ్మర్‌లోనే సినిమా విడుదల చేసి ఉండేవారు.ఇప్పటి వరకు కోలీవుడ్ నుంచి రూ.1000 కోట్ల సినిమా రాలేదు. కంగువా ఆ మార్క్‌ను చేరుకుంటుందని నమ్మకంగా మేకర్స్ ఉన్నారు. ఒక వేళ కంగువా ఆ మార్క్‌ను చేరుకోలేక పోతే కూలీ సినిమా మొదటి వెయ్యి కోట్ల సినిమాగా నిలిచే అవకాశాలు ఉన్నాయని తమిళ మీడియా వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. రజనీకాంత్ కి మాత్రమే వెయ్యి కోట్ల మార్కెట్ ఉందని, ఆయనకి మాత్రమే ఆ స్టామినా ఉందంటూ ఆయన అభిమానులు మాట్లాడుకుంటూ ఉన్నారు. రజనీకాంత్ కూలీ సినిమాలో శృతి హాసన్ హీరోయిన్‌గా నటిస్తూ ఉండగా నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్ ఇంకా ప్రముఖ నటీనటులు కనిపించబోతున్నారు.

# రానా అమెజాన్ షో.. ఈసారి మరింత కొత్తగా..

టాలీవుడ్ ఇండస్ట్రీలో టాలెంటెడ్ స్టార్స్ లో ఒకరైన రానా అందరూ నడిచే దారిలో నడవడం లేదు. హీరోగా కొంత మార్కెట్ ఉన్నా కూడా ఏది పడితే అది చేయకుండా మనసుకు నచ్చితేనే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నాడు. ఇక హోస్ట్ గా కూడా ఇప్పటికే అనేక షోలలో ఈవెంట్స్ లో సత్తా చాటాడు. ఫిల్మ్ ఫేర్ అవార్డుల వేడుకలో రానా స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలుస్తున్న విషయం తెలిసిందే. అలాగే నెంబర్ వన్ యారీ అంటూ అప్పట్లో ఒక షో చేశాడు.అయితే మళ్ళీ చాలా కాలం తరువాత రానా ఒక స్పెషల్ సెలబ్రేటీ షో ద్వారా హడావుడి చేయబోతున్నాడు. తెలుగు సినిమా ప్రేక్షకుల కోసం ప్రైమ్ వీడియో నుండి మరొక ప్రత్యేకమైన షో రాబోతోంది. నవంబర్ 23 నుండి 'ది రానా దగ్గుబాటి షో' ప్రైమ్ వీడియోలో ప్రేక్షకులను అలరించనుంది. ఈ షో రానా స్పిరిట్ మీడియా బ్యానర్‌పై నిర్మితమైంది. ఎనిమిది ఎపిసోడ్‌ల సిరీస్‌లో టాలీవుడ్ ప్రముఖులు తన జీవితంలో వ్యక్తిగత క్షణాలను పంచుకోనున్నారు.దుల్కర్ సల్మాన్, నాగ చైతన్య, సిద్దు జొన్నలగడ్డ, శ్రీలీల, నాని, ఎస్.ఎస్. రాజమౌళి, రామ్ గోపాల్ వర్మ వంటి టాప్ సెలబ్రిటీలు ఈ షోలో పాల్గొంటారు. సాధారణంగా టాక్ షోల్లో కనిపించే కార్యక్రమాలకు భిన్నంగా, ఈ షోలో నిజ జీవిత కథలు, ఆసక్తికరమైన ఆటలు, మనసుకు హత్తుకునే సంభాషణలు ఉంటాయని తెలుస్తోంది. రానా దగ్గుబాటి మిత్రులతో సరదాగా గడుపుతూ వారి జీవితంలోని ఇతర కోణాలను మన ముందుకు తీసుకురానున్నాడు.ప్రతి శనివారం కొత్త ఎపిసోడ్ విడుదలవుతుందని, ప్రపంచవ్యాప్తంగా 240 దేశాలలో అందుబాటులో ఉంటుందని ప్రైమ్ వీడియో ప్రకటించింది. ప్రైమ్ వీడియో ఇండియా ఒరిజినల్స్ అధిపతి నిఖిల్ మధోక్ మాట్లాడుతూ, "రానా సహజమైన చమత్కారంతో, నిజాయతీతో పర్సనల్ టచ్ ఇవ్వగలడని, ఈ షో ప్రేక్షకులను ఆకట్టుకుంటుందన్న నమ్మకముంది" అని పేర్కొన్నారు.ఇక రానా మాట్లాడుతూ, నిజమైన అనుబంధాల గురించి మిత్రులతో సరదాగా నవ్వుతూ, కొత్త అనుభవాలను పంచుకోవడమే ఈ షో ప్రత్యేకత. ప్రియమైన ప్రేక్షకులు ఈ షోలోని అనూహ్యమైన, సరదా క్షణాలను ఆస్వాదించాలి" అని కోరుకుంటున్నాను అని రానా తెలిపారు. టాక్ షోలపై కొత్త కోణంతో రానా దగ్గుబాటి రూపొందించిన ఈ షో, టాలీవుడ్ స్టార్ల జీవితాలను డిఫరెంట్ గా చూపించనుందని అర్థమవుతుంది.






# అసలు ఎవరీ డాన్లీ..?

ప్రస్తుతం ఇండియాలో బాగా వినిపిస్తోన్న పేరు డాన్ లీ. ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్ లో తెరకెక్కనున్న 'స్పిరిట్' సినిమాలో డాన్ లీ ప్రతినాయకుడిగా కనిపించబోతున్నాడనే ప్రచారం గత కొంతకాలంగా వినిపిస్తోంది. తాజాగా ఆయన ఇన్ స్టాగ్రామ్ లో 'సలార్ 2' ఫ్యాన్ మేడ్ పోస్టర్ పెట్టి థంబ్ ఎమోజీ షేర్ చేయడంతో 'సలార్ 2' లో భాగం కాబోతున్నాడని మరో టాక్ కూడా తెరపైకి వచ్చింది. అయితే ప్రభాస్, డాన్ లీ కాంబినేషన్ లో మూవీ అయితే దాదాపు ఖాయం అయ్యిందనే మాట ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది.అది స్పిరిట్ అనే మాట గట్టిగా వినిపిస్తోంది. ప్రభాస్ తో డాన్ లీ నటిస్తున్నాడనే విషయం తెరపైకి రావడంతో సోషల్ మీడియాలో అతని గురించి సెర్చ్ చేయడం మొదలుపెట్టారు. అసలు ఎవరీ డాన్ లీ అనేది తెలుసుకుపోవడానికి ప్రత్యేకంగా ఆసక్తి చూపిస్తున్నారు. సౌత్ కొరియాకి చెందిన డాన్ లీ 19 ఏళ్ల వయస్సులో అమెరికా వెళ్లి 10 ఏళ్ళు అక్కడ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నారు. తరువాత కొంతకాలం అమెరికాలో ట్రైనర్ గా పని చేశారు.2004లో 'డాన్స్ విత్ ది వింగ్' అనే సినిమాతో తెరంగేట్రం చేశాడు. కొరియన్ భాషలోనే నటుడిగా అతను కెరియర్ స్టార్ట్ చేశారు. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా చేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ హీరోగా మారారు. 2012లో 'ది నైబర్స్' సినిమాతో డాన్ లీ బెస్ట్ సపోర్టింగ్ రోల్ అవార్డు అందుకున్నారు. అక్కడి నుంచి విభిన్న పాత్రలు చేస్తూ హాలీవుడ్ స్థాయికి ఎదిగాడు. హాలీవుడ్ లో మార్వెల్ సిరీస్ నుంచి 2021లో వచ్చిన 'ఎటర్నల్' మూవీ లో ఒక సూపర్ హీరోగా డాన్ లీ నటించాడు.ఈ సినిమాతో వరల్డ్ వాల్డ్ గా అతనికి మంచి గుర్తింపు వచ్చింది. అలాగే 2016లో చేసిన 'ట్రైన్ అండ్ బుసాన్' కూడా అతనికి అంతర్జాతీయ స్థాయిలో ఇమేజ్ తీసుకొచ్చింది. చివరిగా ఈ ఏడాది 'ది రౌండ్ అప్ పనిష్మెంట్' అనే సినిమాతో ఆయన ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఇప్పుడు స్పిరిట్ సినిమాతో ఇండియన్ మూవీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తున్నాడు. డాన్ లీ అసలు పేరు లీ డాంగ్-సియోక్. 53 ఏళ్ల డాన్ లీ 5.10 అడుగుల ఎత్తు 90 కేజీల వెయిట్ తో ఉంటాడు.'స్పిరిట్' సినిమాలో అతను నటించడం ద్వారా దానికి ఇంటర్నేషనల్ లెవల్ లో హైప్ లభిస్తోందని చెప్పవచ్చు. కచ్చితంగా ఈ చిత్రంలో ప్రభాస్, డాన్ లీ కాంబినేషన్ సంచలనం సృష్టిస్తుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. 'స్పిరిట్' మూవీ 2000 కోట్లకి పైగా కలెక్షన్స్ ని అందుకున్న ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అంటున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM